నేటినిజం
తెలుగు దినపత్రిక
website:www.netinijam.com
E-mail : netinijam93@gmail.com
హైదరాబాద్ మంగళవారం 20-8-2019 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :25 సంచిక: 281 పేజీలు 8 వెల: రూ.1/-

## మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

### 15మంది దుర్మరణం

ముంబయి,ఆగస్ట్19(ఆర్ఎన్ఎ): మహారాష్ట్రలోని ధూలే జిల్లాలో ఆదివారం రాత్రి ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. నీమ్గల్ గ్రామ సమీంపలో షాహాద - దొండైచ రహదారిపై జరిగిన రోడ్డుప్రమాదంలో 15 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. కంటైనర్, మహారాష్ట్రకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. మృతుల్లో రెండు వాహనాల డ్రైవర్లు ఉన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ధూలే జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఉత్తరాదిన వణికిస్తున్న వరదలు



- హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు
- నీటమునిగిన లోతట్టు ప్రాంతాలు

## - 36మంది మృతి, పలువురి గల్లంతు

- సహాయక చర్యలు ముమ్మరం చేసిన అధికారులు
- ప్రమాదకర స్థాయిలో యమునా నది
- అప్రమత్తమైన ఢిల్లీ ప్రభుత్వం

న్యూఢిల్లీ, ఆగస్టు19(ఆర్ఎన్ఎ) : హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో గత కొన్నిరోజులుగా కుండపోత వర్షాల కారణంగా నదులు వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. నదుల ఒడ్డున ఉన్న జనావాసాలు వరదమయమై అనేక మంది సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తుండగా, అకస్మాత్తుగా వచ్చిన వరదలకు చాలా మంది చిక్కుకుని ప్రాణాలు కోల్పోతున్నారు. వరదల కారణంగా ఆదివారం ఒక్కరోజే హిమాచల్ ప్రదేశ్‌లో 25మంది ప్రాణాలు కోల్పోగా తొమ్మిది మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. అలాగే ఉత్తరాఖండ్‌లో వరదకు ఇళ్లు కొట్టుకుపోయి 18మంది గల్లంతయ్యారు. ఈ రెండు రాష్ట్రాల్లో కొండచరియలు విరిగిపడి జాతీయ రహదార్లు, జిల్లా రహదార్లుసైతం మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఆరు జాతీయ రహదార్లతోపాటు 325రోడ్లను మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో భారీ వర్షాలతో నదులు, కాలువలు ఉప్పొంగుతున్నాయి. భాక్రా నంగల్ ప్రాజెక్టులో వరదనీటి ప్రవాహం రికార్డు స్థాయికి చేరింది. అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. సాధారణ జనజీవనం స్తంభించింది. బియాస్ నది ఉధృతికి కుల్లు సమీపంలోని ఓ వంతెన నీటిలో కొట్టుకుపోయింది. ఐదో నంబర్ జాతీయ రహదారి సహా పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి వాహన రాకపోకలు నిలిచిపోయాయి. కులుమనాలిని కలిపే నేషనల్ హైవే పూర్తిగా పాడైపోయింది.

దీంతో భారీవాహనాల రాకపోకలను నిలిపేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎన్‌డీఆర్ఎఫ్, రెడ్ క్రాస్, ఐటీబీపీ, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఉత్తరాఖండ్‌లోని ఉత్తర కాశీ జిల్లాలో ఒక్కసారిగా వరదలు ఉప్పెనలా విరుచుకుపడ్డాయి. ఎగువ ప్రాంతాల్లో విరివిగా కురుస్తున్న వర్షాల కారణంగా టోన్స్ నది ఉప్పొంగి పొర్లుతుంది. నది ఉధృతంగా ప్రవహించడంతో 20 ఇండ్లతో పాటు 18 మంది నీటిలో కొట్టుకుపోయారు. నదీ తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల్నీ ఐటిబిపి, ఎస్‌డిఆర్ఎఫ్, ఎన్‌డిఆంఎఫ్ సహాయక బృందాలు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వచ్చే 24 గంటల్లో టోన్స్ నది కారణంగా యమునా నదిలో నీటిమట్టం పెరిగే అవకాశం ఉంది. టోన్స్ నది యమునా నదికి ఉపనది. ఉత్తరాఖండ్‌ను వరదలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నదులు పొంగి పొరలుతున్నాయి. జిమ్‌కార్బెట్ నేషనల్ పార్క్ సమీపంలోని నదిలో ఓ కారు కొట్టుకుపోయింది. ఒక్కసారిగా వరద ఉధృతి పెరగడంతో కారు నీటి మధ్యలో చిక్కుకుపోయింది. దాన్ని బయటకు లాగడానికి స్థానికులు ప్రయత్నించినా సాధ్యం కాలేదు. ప్రవాహ ఉధృతికి కారు నీటిలో కొట్టుకుపోయింది. కొంత దూరం వెళ్లాక కారులోని వారు దానిపైకి ఎక్కి సాయం కోసం ఆర్తనాదాలు చేశారు. స్థానికులు ఎలాగోలా వారిని కాపాడారు. కానీ ఓ మహిళ మాత్రం బయటకు రాలేకపోయింది.

### ప్రమాదకర స్థాయిలో యమునా..

ఉత్తర భారతదేశాన్ని వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్‌లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. హర్యానాలోని హత్నికుండ్ బ్యారేజ్‌కు భారీగా వరద నీరు వచ్చిచేరుతోంది. దీంతో దిగువకు 8లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో.. యమునా నది ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తోంది. యమునా ప్రమాదకర హెచ్చరిక 204 మీటర్లు కాగా, డేంజర్ లెవల్ మార్క్ 204.50 మీటర్లు. సోమవారం ఉదయం 204.70 మీటర్ల వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అత్యవసరంగా సమావేశం ఏర్పాటు చేశారు. గంట గంటకు వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలు ప్రారంభించి, దిగువ ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.

# అరుదైన ఫోటోలు షేర్ చేసిన కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు19: ఫోటోలు ప్రకృతి యొక్క భావాలను తెలియజేస్తాయి. మాటల్లో చెప్పలేని విషయాలు సైతం ఫోటో ద్వారా తెలియపర్చవచ్చు. నేడు ఫోటోగ్రఫీ దినోత్సవం. ఈ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కొన్ని అరుదైన ఫోటోలను ట్విట్టర్ ద్వారా పంచు కున్నారు. ఈ ఫోటోలను తను స్వయంగా తీసినవి కావడం గమనార్హం.

# ఆర్టీసీ బస్సును ఢీకొన్న కంటెయినర్

- 13మంది దుర్మరణం, మరో 20మందికి గాయాలు
- మహారాష్ట్రలో విషాద ఘటన

ముంబయి, ఆగస్టు19(ఆర్ఎన్ఎ) : మహారాష్ట్రలో సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. మహారాష్ట్ర ఆర్టీసీకి చెందిన బస్సును భారీ కంటెయినర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో 13 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 20మంది తీవ్రంగా గాయపడ్డారు. ధూలే జిల్లా నీమ్గల్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఔరంగాబాద్ నుంచి 45 మంది ప్రయాణికులతో వస్తున్న మహారాష్ట్ర ఆర్టీసీ బస్సును నీమ్గల్ వద్ద ఎదురుగా వస్తున్న ట్రక్ బలంగా ఢీకొట్టడంతో 11మంది అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించారు. ప్రమాదంగురించి తెలిసిన స్థానికులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకున్నారు. క్షతగాత్రులను వైద్యం కోసం సమీపంలోని హాస్పిటల్‌కు తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ప్రయివేట్ హాస్పిటల్‌లో చేర్పించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ధూలే జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు పోలీసులు తెలిపారు. మృతుల్లో రెండు వాహనాల డ్రైవర్లు ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని పోలీసులు వెల్లడించారు. డ్రైవర్ల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగినట్టు పోలీసులు తెలిపారు. వేగంగా వాహనాలు నడిపి ఎదురుగా వస్తున్న వాటిని గమనించకపోవడంతోనే ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొట్టడంతోపాటు బస్సు ఎడమ భాగం నుంచి ట్రక్ దూసుకెళ్లడంతో వాహనం ధ్వంసమైంది. మరోవైపు గాయపడిన వారిలో మరో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు వెల్లడించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇది కర్ణాటక కాదు తెలంగాణ

- కర్ణాటకలో చేసిన నాటకాలు తెలంగాణలో సాగవు
- అవినీతి ఆరోపణలపై దమ్ముంటే ఆధారాలు బయటపెట్టండి
- గత ఐదేళ్లలో హైదరాబాద్‌కు ఒక్కపనైనా చేశారా?
- మా పథకాలు కాపీకొట్టి మాకే నీతులా
- జేపీ నడ్డాకాదు.. పచ్చి అబద్దాల అడ్డా
- హైదరాబాద్ ప్రశాంతంగా ఉంటే బీజేపీ, కాంగ్రెస్‌కు నచ్చటంలేదు
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రూ.3వేల పెన్షన్ ఎందుకివ్వడం లేదు
- తెరాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- బీజేపీ నేతలు నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు!
- తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, ఆగస్టు19(ఆంఎన్ఎ) : బీజేపీ కుట్రలు అమలయ్యేందుకు ఇది కర్ణాటక కాదని, తెలంగాణ అని గుర్తుంచుకోవాలని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సోమవారం కూకట్‌పల్లిలో టీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈసమావేశంలో కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కర్ణాటకలో చేసిన నాటకాలు తెలంగాణ సాగవు అని తేల్చి చెప్పారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని చెబుతున్న బీజేపీ నేతలు.. దమ్ముంటే ఆధారాలు బయటపెట్టాలని కేటీఆర్ సవాల్ విసిరారు. స్వయంగా ప్రధాని మోడీ వచ్చి ప్రచారం చేసినా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కేవలం ఒక్క సీటు మాత్రమే గెలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 119 స్థానాల్లో పోటీ చేస్తే 103 చోట్ల డిపాజిట్లు కోల్పోయిందన్నారు. హైదరాబాద్ ప్రశాంతంగా ఉంటే బీజేపీ, కాంగ్రెస్ కు నచ్చదని కేటీఆర్ విమర్శించారు. బీజేపీ నేతలు చిల్లర ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. గత ఐదేళ్లలో హైదరాబాద్ కి ఒక్క పనైనా చేశారా అని నిలదీశారు. మా పథకాలన్నీ కాపీ కొట్టి మాకే నీతులు చెబుతారా అంటూ కేసీఆర్ బీజేపీ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు పేరు మార్చి పీఎం కిసాన్ యోజన పెట్టారని, మిషన్ భగీరథ పేరు మార్చి జల్ శక్తి అభియాన్ అని పేరు పెట్టారని కేటీఆర్ అన్నారు.

మంచి పనులు చేసి టీఆర్ఎస్‌తో పోటీ పడాలని సూచించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రూ.2 వేలు, రూ.3వేల పెన్షన్లు ఎందుకివ్వరని ప్రశ్నించారు. పెన్షన్లకు టీఆర్ఎస్ ప్రభుత్వం రూ.12వేల కోట్లు ఖర్చు పెడుతుంటే కేంద్రం ఇచ్చేది రూ.200 కోట్లు మాత్రమే అని కేటీఆర్ చెప్పారు. పైగామొత్తం మేమే ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని బీజేపీ నేతలపై విమర్శలు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా 24 గంటల కరెంట్ ఇస్తున్నారా అని అడిగారు. తెలంగాణలో అమలవుతున్న ఒక్క సంక్షేమ పథకమైనా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలవుతోందా అని అడిగారు. ఎవరో రాసిచ్చిన ప్రసంగాన్ని నడ్డా చదివారంటూ ఎద్దేవా చేశారు. ఆయన మాటల్లో ఒక్కటి కూడా నిజం లేదన్నారు. జేపీ నడ్డా కాదు...పచ్చి అబద్దాల అడ్డా అంటూ విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పడి ఏడుస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి కేంద్ర సంస్థలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. నీతి ఆయోగ్ ఎందుకు ప్రశంసిస్తుందో తెలుసుకోవాలన్నారు. అడ్డగోలుగా మాట్లాడటానికి నడ్డాకు సిగ్గనిపించటం లేదా? అని కేటీఆర్ ప్రశ్నించారు.

అవినీతి అంటూ ఒకాయన గడ్డం పెంచుకుని తిరిగాం ని..ఏమైందని తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఉద్దేసించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. అవినీతి ఆరోపణలు చేసేవారు.. దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారు. ప్రత్యర్థుల కుట్రలు, దుష్ప్రచారాలను కార్యకర్తలు తిప్పికొట్టాలని టీఆర్ఎస్ నేతలకు కేటీఆర్ పిలుపు ఇచ్చారు. హైదరాబాద్‌కు మోదీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, మతాల మధ్య చిచ్చుపెట్టి... ఆ చలిమంటల్లో రాజకీయాలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎగిరెగిరి పడుతున్న బీజేపీ వాళ్ళను పట్టించుకోవద్దని అన్నారు.

### నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు! - తలసాని శ్రీనివాస్ యాదవ్

బీజేపీ నేతలు నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 24 గంటల విద్యుత్ ఇస్తున్నారా అంటూ ప్రశ్నించారు. గతంలో తాగడానికి నీరులేక ప్రజలు ఇబ్బంది పడేవారని, మిషన్ భగీరథతో పల్లెలు, పట్టణాల్లో నీటి బాధలు తీర్చామన్నారు. షెడ్యూల్ ప్రకారమే జీహెచ్ఎంసీ ఎన్నికలు జరుగుతాయని, జీహెచ్ఎంసీలో గతంలో కన్నా ఎక్కువ సీట్లు సాధిస్తామని తలసాని తెలిపారు. ఓపిగ్గా ఉంటే పార్టీలో ఏ పదవులైనా దక్కుతాయని, కేసీఆర్ వల్లే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 99సీట్లు గెలిచామని, కూకట్‌పల్లి నియోజకవర్గంలో డబుల్ బెడ్ ఎరూం ఇండ్లు కట్టించి ఇస్తామని, నియోజకవర్గంలోని చెరువులను అభివృద్ధి చేస్తామని అన్నారు. అన్నివర్గాల ప్రజలు టీఆర్ఎస్ వైపు చూస్తున్నారని, తెలంగాణ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తలసాని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాద్‌కు ఎన్నో కంపెనీలు వచ్చాయని, వేలాది మందికి ఉపాధి దొరికిందని తలసాని పేర్కొన్నారు. ఒక్కసీటు గెలిచిన బీజేపీ తెగ ఎగిసిపడుతుందని, రూ.1500కోట్లతో గుడి కట్టించిన చరిత్ర దేశంలో ఎక్కడైనా ఉందా అంటూ ప్రశ్నించారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు లబ్ది చేకూరిందని తెలిపారు. రూ.1800 కోట్లతో కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని, దేశంలోనే అత్యుత్తమ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఇంజినీర్ అవతారం ఎత్తి మూడేళ్లలోనే కాళేశ్వరం ప్రాజెక్టులు పూర్తి చేశారని, బీజేపీ అధికారంలో ఉన్న 22 రాష్ట్రాల్లో కాళేశ్వరం లాంటి ఒక్క ప్రాజెక్టైనా కట్టారా అని తలసాని ప్రశ్నించారు. ఏ రాష్ట్రంలోనైనా కల్యాణలక్ష్మి లాంటి పథకం పెట్టారా అని నిలదీశారు. ప్రతి నియోజకవర్గంలో ఇంటింటికి నీళ్లొస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీలు నవీన్, శంభీపూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి టిఆర్ఎస్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్. చిత్రంలోమంత్రులు తలసాని, శ్రీనివాసగౌడ్ తదితరులు ఉన్నారు.

# బీహార్ మాజీ సీఎం జగన్నాథ్ మిశ్రా కన్నుమూత

- ఆనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి
- నివాళులర్పించిన బీజేపీ నేతలు



న్యూఢిల్లీ, ఆగస్టు19(ఆర్ఎన్ఎ) : బీహార్ మాజీ సీఎం, జేడీయూ సీనియర్ నేత జగన్నాథ్ మిశ్రా (82) కన్ను మూశారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఢిల్లీలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2019 ఆగస్టు19న సోమవారం మిశ్రా మృతి చెందారు. బీహార్‌కు ఆయన మూడు సార్లు సీఎంగా పనిచేశారు. కేంద్ర మంత్రిగా కూడా మిశ్రా సేవలందించారు. బీహార్ యూనివర్సిటీలో జగన్నాథ్ మిశ్రా ఆర్థిక శాస్త్ర నిపుణుడిగా పనిచేశారు. ఆ తర్వాత ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ తరపున పనిచేసిన చివరి సీఎం కూడా ఆయనే. కాంగ్రెస్‌ను వీడిన తర్వాత ఆయన జేడీయూలో చేరారు. బీహార్ రాజకీయాల్లోకి ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ అడుగుపెట్టడానికి ముందే ఆయన రాష్ట్రంలో ప్రముఖ రాజకీయనేతగా వెలుగొందారు. సుధీర్ఘం కాలం రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన మిశ్రా.. లాలూ రాకతో ప్రజాదరణలో వెనుకబడిపోయారు. దేశ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపిన బీహార్ పశుదాణా కుంభకోణం కేసులో జగన్నాథ్ మిశ్రా కూడా పలు ఆరోపణలు ఎదుర్కొన్నారు. రాంచీ కోర్టు ఆయనను ఇటీవల నిర్దోషిగా ప్రకటించింది. ఆయన మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయనకు నివాళిగా బీహార్ ప్రభుత్వం మూడు రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించింది. ప్రభుత్వ లాంఛనాలతో ఆయనకు అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో జగనాథ్ మిశ్రా సోదరుడు నారాయణ్ మిశ్రా రైల్వే శాఖ మంత్రిగా పనిచేశారు. జగన్నాథ్ మిశ్రా తనయుడు నితీష్ మిశ్రా నితీష్ కుమార్ కేబినెట్ లో మంత్రిగా పనిచేశారు. 2018లో మిశ్రా భార్య వీణా(72) అనారోగ్య కారణంగా చనిపోయారు.

## చరిత్రలో నేటినిజం



కం॥ ఆర్తిని బాలగించు ననుచు-
పూర్తికి జీవమ్ము నొసగి ముదమిడు ననుచున్-
స్ఫూర్తిని కలిగించు ననుచు-
కీర్తింపంబడిన "రామకృష్ణ"ను దలతున్!!

( ఆగష్టు 20 గాయకుడు రామకృష్ణ జననం)

-రాధశ్రీ
సెల్: 9494481210

# దోవల్‌తో షా అత్యవసర భేటీ

హైదరాబాద్, ఆగష్టు 19: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇవాళ ఢిల్లీలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. జాతీయ భద్రతా సలహాదారుడు అజిత్ దోవల్‌తో ఆయన సమావేశం అయ్యారు. హోంశాఖ కార్యదర్శి రాజీవ్ గౌబాతో పాటు ఇతర సీనియర్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్లు కూడా సమావేశానికి హాజరయ్యారు. కశ్మీర్ అంశంపై చర్చిస్తున్నట్లు సమాచారం. కొన్ని రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసిన విషయం తెలిసిందే. దీంతో కశ్మీర్‌కు ఉన్న ప్రత్యేక హోదా రద్దు అయ్యింది. ఈ నేపథ్యంలో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. గత కొన్ని రోజులుగా కశ్మీర్‌లోనే దోవల్ పహారా కాశారు.

# అపురూపమైన బంధం అన్నాచెల్లెళ్ళబంధమే..!

నేటి నిజం
మంగళవారం 20-8-2019

'అమ్మ' ను మించిన దైవం లేదు. చెల్లిని మించిన స్నేహమున్నదా అంటే లేదనే చెప్పాలి.. అమ్మలో ఆత్మీయత, అనురాగం, సహనం, అన్నీ మనకు కనబడేవి ఒక్క చెల్లిలోనే.. ఒక విధంగా అమ్మ తర్వాత అమ్మ... జీవితాంతం మెట్టినింట్లో ఉన్నా నిత్యం అన్ననే తలుచుకునే పూబొమ్మ చెల్లే.. కాస్సేపు అలిగినా, కాస్సేపు కోపంగా కొట్లాడినా అది అన్నా చెల్లెళ్ళమధ్యనే ఉంటుంది..అందుకే ఇది కేవలం ఒక రోజుకో ఒక సంవత్సరానికో సరిపోయేదికాదు.. 'తీపి' ని ఒక్కసారే ప్రేమతో పంచుతుంది. ఎంతగా మెట్టినింట పనులున్నా, బాధ్యతలున్నా ఎంత దూరమున్నా ఒక్కసారి అన్న పిలుపు వినబడితే చాలు పరుగులు పెట్టుకుంటూ పోతుంది. ఇంట్లోకి వెళ్ళగానే అమ్మలా ఇల్లంతా అల్లుకుపోతుంది. ఇంట్లో ఐశ్వర్యం ఎంత ఉన్నా, కీర్తిప్రతిష్టలు ఎన్ని వున్నా నవ్వుతూ ఇల్లంతా తిరిగే చెల్లెలు లేనిదే ఆ నిండుదనం వుండదు. రక్ష అనేది స్త్రీలకు ఎంతో అవసరం.. అమ్మలో సగాన్ని, నాన్నలో సగాన్ని తనలో కలుపుకున్న అన్న అనే స్థానం ఆడపిల్లలకు ఎంతో రక్షాకవచం లాంటివాడు.. మాటలో కరుకుతనం ఉన్నా, తన చెల్లెలు ఏమాత్రం కష్టంలో వుందని తెలిసినా ముందుకు వచ్చి పలకరించి సాయంచేసే వ్యక్తి.. ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా చెల్లెలుండాలని ఆశించేది ఒక్క అన్న మాత్రమే.. ఇలా ఒకరిపై ఒకరు జీవితాంతం ఒకరికోసం ఒకరు ఎదురుచూసుకునే అపురూపమైన బంధం అన్నాచెల్లెళ్ళబంధమే..!

కాలం మారుతోంది.. నేడు బంధాలకు అర్ధం మారుతోంది.. బంధాలకు ప్రతిబంధకంగా డబ్బు పరుచుకుంటోంది. ఆధునికత, నాగరికత, అనేవి కంటికి మసకతనం నేర్పాయి.. అపురూపమైన ఈ అనుబంధాలను కాదని అవసరాలకు మాత్రమే పలకరించే పిలుపుల మధ్య ఈ బంధం ఇరుక్కుపోయింది. అంతస్థుల గోడల మధ్య రెండు బంధాలు కనబడనంతగా ఎత్తుకు ఎదిగిపోయాయి.. నేడు ఎవరి గోడలు ఎత్తైనవో అంచనా వేయడంలో సమయం గడిచిపోతోంది.. మనుషులు కలసుకోవడం, ఆత్మీయంగా మాట్లాడుకోవడం కరువైంది. అమ్మనాన్న ఉన్నంతవరకు సంవత్సరానికో లేదా రెండేళ్లకో కలుసుకుంటున్నా ఏకంగా నేడు వీటి మధ్య దేశాలే అడ్డమయ్యాయి.. ఒకరిని కలవాలంటే ఒకరు కనీసం లక్షరూపాయలు పెట్టనిదే కలుసుకునే స్థితిలో లేరు. కేవలం సెల్‌ఫోన్‌లే పరిమితమయ్యాయి.. కొన్నిచోట్ల కంప్యూటర్లద్వారా మాట్లాడుకోవడం జరుగుతోంది. అదీకాకుండా అన్నకు భార్య గా వచ్చిన వదిన స్థానం, భర్తకు చెల్లెలి గారైన ఆడబడుచు స్థానాలు కలిసి మాట్లాడుకునే స్థాయినుండి తప్పుకున్నాయి.. ఎంతసేపు ఆరాలు, తిట్టుకోవడాలు, అసూయలు, ద్వేషాలు లాంటి మానవసహజమయిన గుణాలన్నీ కలిపి రంగరించి అదేదో ఒక కొత్త రూపంతో కనబడుతున్నాయి.. దాంతో కూడా ఒక ఊరిలో ఉన్నా కూడా రాకపోకలు తగ్గిపోయాయి. ఎదురుపడినా పలకరింపులు లేకపోయాయి. సాంప్రదాయం అనేది ఒకరినొకరు పిలుచుకునే పిలుపుల్లోనే ఉంటాయి. కనీసం అన్నా, చెల్లీ, తమ్ముడూ, అక్క అని పిలుచుకుంటేనైనా తమ స్థానాలు తమకు అర్థమవుతాయేమో!

## ఉపాధి కూలీలందరికి పనులు

నిజామాబాద్,ఆగస్ట్19(ఆర్ఎన్ఎ): గ్రామాల్లోని కూలీలందరికి ఉపాధి కల్పిస్తామని అధికారులు అన్నారు. హరితహారంలో భాగంగా ఈ ఏడాది జూన్‌లో ఉపాధిహామి పథకం ద్వారా జిల్లాలో మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. గ్రామ స్థాయిల్లో అవసరమయ్యే మొక్కలను గుర్తించి వాటిని సరఫరాచేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. నిమ్మ, దానిమ్మ, ఉసిరి, జామ వంటి పండ్ల మొక్కలను కూడా సరఫరాచేసేందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం 80 శాతం పూర్తయిందని డీఆర్డీఏ పీడీ తెలిపారు. ప్రతీ గ్రామంలో పూర్తయిన మరుగుదొడ్ల వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఆన్‌లైన్‌లో పొందపర్చడంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ఉపాధి పనుల కల్పన, వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లుల చెల్లింపుల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అన్న విషయాలను గ్రామస్థులను అడిగి తెలుసు కున్నారు.

## సంక్షేమంలో తెలంగాణను మించింది లేదు: ఎంపి

మహబూబాబాద్,ఆగస్ట్19(ఆర్ఎన్ఎ): రైతు సంక్షేమంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. సకల జనుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. రైతుల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. రైతులకు అండగా నిలిచేలా పెట్టుబడి పథకం దేశం ఎక్కడైనా అమలు చేస్తున్నారా చెప్పాలన్నారు.

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదో కాంగ్రెస్ నేతలు చెప్పాలన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రజలను మభ్యపెట్టలేరని అన్నారు. ప్రతి వర్గానికి చేదోడువాదోడుగా నిలిచేలా పథకాలు అమలు చేస్తున్న సిఎం కెసిఆర్, పండుగలకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి అధికారికంగా పండుగ నిర్వహించడం హర్షణీయమన్నారు. బంగారు తెలంగాణ సాధన కోసం సీఎం కేసీఆర్ చేస్తున్న నిరంతర కృషితో జరుగుతోన్న అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ప్రజలు అభివృద్ధిని చూసే టిఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. నాయకులు తమ స్వలాభం కోసం, స్వార్థం కోసం సిద్ధాంతాలను విస్మరించడం వల్లే టీఆర్ఎస్‌లో చేరారని స్పష్టం చేశారు. తండాలన్నీ కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేసి ఎన్నికలు జరిపిన ఘనత కెసిఆర్‌దన్నారు. అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందినవారు స్వచ్ఛందంగా టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రజాసంక్షేమ పథకాలకు ఆకర్శితులై భారీగా టీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న అద్భుతమైన సంక్షేమ పథకాలతోనే టీఆర్ఎస్‌లోకి వలసలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు.

## హరితహారం అందరి బాధ్యత కావాలి

జనగామ,ఆగస్ట్19(ఆర్ఎన్ఎ): రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారంలో భాగంగా అందరూ పాల్గొని బాధ్యతగా మొక్కలు నాటాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. అడవుల విస్తీర్ణం తగ్గడంతో వర్షాలు సమృద్ధిగా కురువడం లేదన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలంటే అందరూ మొక్కలు నాటడమే మార్గమన్నారు. రైతులు వర్షంపై అధారపడి పంటలు పండిస్తారని వానలు కురవాలంటే మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని తెలిపారు. జిల్లాను హరితహారంలో ముందజాలో ఉండేటట్లు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో మొక్కలు నాటాలని కోరారు.

ప్రతీ గ్రామంలో వందశాతం మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు నిర్మించేలా అధికారులు ప్రజలకు చైతన్యవంతుల్ని చేయాలన్నారు. ఐదో విడత హరితహారంలో భాగంగా శుక్రవారం జనగామ విద్యాశాఖ కార్యాలయం ఆవరణలో డీఈవో ఎస్ యాదయ్య మొక్కలు నాటారు. కార్యాలయంలో పలు విభాగాల అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి వాటి సంరక్షణకు ట్రీగార్డ్స్ ఏర్పాటుచేశారు

# అడవిదొంగలపై ఆలస్యంగా చర్యలు

## ఇప్పటికే నష్టపోయిన సంపద ఎంతో?

ఆదిలాబాద్,ఆగస్ట్19 (అం ఎన్ఎ): అడవుల జిల్లా ఆదిలాబాద్‌ను అందిన కాడికి దోచుకున్నారు. అడవులను పూర్తిగా ధ్వంసం చేశారు. వన్యప్రాణులను ఇష్టం వచ్చినట్లుగా వేటాడారు. ఆదిలాబాద్ జిల్లా అంటే దట్టమైన దండకారణ్యంతో ఒకప్పుడు అడవుల జిల్లాగా పేరు ఉండేది. ఆకాశాన్ని ముద్దాడే టేకు వృక్షాలతో కనుచూపు మేర పచ్చని చెట్లతో, పక్షుల కిలకిలరావాల, చెంగుచెంగున ఎగిరే జింకలతో అహ్లాదకరంగా ఉండేది. స్మగ్లర్ల, వేటగాళ్ల ధన దాహానికి అటవీశాఖ అధికారుల అవినీతి, అక్రమాలు తోడవడం తో అడవి తల్లి నేలకొరగగా, వన్యప్రాణులు అంతరించిపోయే దుర్భర పరిస్థితి దాపురించింది. కవ్వాల్ అభయారణ్యంతోపాటు జిల్లాలోని ఇతర అటవీ ప్రాంతాల నుంచి టేకుతో పాటు ఇసుక, రాయి, మొరం అక్రమంగా తరలిస్తున్నారు. ఈ విషయం అంతా కింది స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు తెలిసినప్పటికీ మామూళ్లు తీసుకుని మౌనంగా ఉంటున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అటవీశాఖ చెక్‌పోస్టుల్లోని సిబ్బంది అడవుల నుంచి అక్రమ కలప, ఇసుక, రాయి, వన్యప్రాణుల మాంసాన్ని తరలించకుండా చర్యలు తీసుకోవాల్సి ఉండగా వాటిని ఆ వాహనాల నుంచి డబ్బులు తీసుకు ని వదిలిపెట్టడంతోపాటు- ఇతర వాహనాల నుంచి కూడా ఎంతో కొంత ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రిజర్వ్డ్ ఫారెస్టులో చెరువుల నిర్మాణాలు చేపట్టరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ పెంబి రిజర్వ్ ఫారెస్టులో చెరువులను నిర్మించారు. జిల్లా విస్తీర్ణంలో ఒకప్పుడు 40 శాతం ఉన్న అడవి ఇప్పుడు చాల తక్కువ శాతంలో ఉంది. జిల్లా నుంచి ప్రతి రోజు లక్షలాది రూపాయల విలువ చేసే టేకు కలప కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్ అక్రమంగా తరలిపోతుంది. ఆదిలాబాద్ టేకు కలపకు ఇ తర ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉండడంతో స్మగ్లర్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. కోట్లాది రూపాయల కలప అ క్రమంగా తరలిపోతుంటే లక్షలాది రూ పాయల అక్రమ కలపను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకుంటున్నా రు. జింక, దుప్పులు, అడవి పంది తదితర వన్యప్రాణులను వేటగాళు హతమార్చి మాంసాన్ని కరీంనగర్, వరంగల్, హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. జిల్లాలో కలప స్మగ్లర్లు, వన్యప్రాణుల వేటగాళ్లు ఎవరూ, వారు ఎక్కడికి సరఫరా చేస్తున్నారనే విషయాలు అటవీశాఖ అధికారులకు తెలిసినప్పటికీ వారు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి పట్టించుకోడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అటవీ ప్రాంతంలోని 2 వందల ఎకరాల్లోని కోట్లాది రూపాయల విలువ చేసే టేకు వృక్షాలను గిరిజనులు పోడు వ్యవసాయం పేరిట నరికివేశారు.వందలాది ఎకరాల్లోని వేలాది టేకు వృక్షాలను నరికి అక్రమంగా కలపను ఇతర ప్రాంతాలకు ఇప్పటికే తరలించుకు పోయారు. అటవీ సంపద నాశనం కావడానికి కారకులైన ఆ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అడవిని, కవ్వాల్ అభయారణ్యం నుంచి చిన్న కర్ర కూడా బయటకు వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. గతంతో పోలిస్తే భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. ఎలాంటి అక్రమాలకు పాల్పడ్డా కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు.

# అధికారుల ఉదాసీనత

## విచ్చలవిడిగా బోర్ల తవ్వకాలు

నల్గొండ,ఆగస్ట్19 (ఆర్ ఎన్ఎ): అధికారుల్లో నెలకొన్న ఉదాసీనత వైఖరిని కొందరు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా వాల్టాచట్టం క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. బోరుబావుల తవ్వకం, చెట్లనరికివేత, నదులు, వాగుల నుంచి ఇసుకతీత, తాగునీటి వనరుల కలుషితం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టపడక పోగా, వాల్టా చట్టంలోని నియమనిబంధనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వర్షాభావంతో చాలాచోట్ల ఇష్టం వచ్చినట్లుగా బోర్ల తవ్వకం చేపడుతున్నారు. బోరుబావుల రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం ప్రతిబావి యజమానీ 10 రూపాయలను రెవెన్యూ కార్యాయలంలో చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. బోరు తవ్వకం సమంలో సమీపంలోని మరోబోరు, బావికి కనీసం 200 మీటర్ల దూరం పాటించాలి. కొత్తగా బోరుబావి వేసుకునే రైతు అధికారులకు సమాచారం ఇవ్వడం ద్వారా శాస్త్రీయపద్ధతులను అనుసరించి జియాలాజికల్ అధికారులు సర్వే నిర్వహిస్తారు. అధికారులు సూచించిన ప్రదేశంలో బోరుబావి పడకుంటే రూ.10వేల వరకు బాధిత రైతుకు బీమా సౌకర్యం లభిస్తుంది. అయితే రైతుల్లో నెలకొన్న అవగాహన లోపంతో తమ ఇష్టానుసారంగా బోరుబావులు తవ్వించి ఆర్థికంగా నష్టపోతున్నారు. రిగ్గుల రిజిస్ట్రేషన్ బోరుబావులు తవ్వే రిగ్గుల యజమాని రూ.10వేలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. రిజిస్ట్రేషన్ లేకుండా బోరుబావులను తవుతున్న రిగ్గులను అధికారులు సీజ్‌చేయాల్సి ఉంటుంది. అలాంటి చర్యలేవీ లేకపోవడంతో రిగ్గుల యాజమాన్యాలు తమకు నచ్చిన ప్రదేశంలో బోరుబావి తవ్వకాలు చేపట్టి రైతుల నుంచి వేలాది రూపాయాలు వసూలు చేస్తున్నారు. పర్యావరణం, భూగర్భ జలాలు, సహాజవృక్షసంపద పరిరక్షణ కోసం వాల్టా చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. అమలులో పారదర్శకత కొరవడి ఉల్లంఘన చర్యలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారుల మధ్య అవగాహన లోపంతో చట్టం ఉల్లంఘనదారులపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వెలువడుతున్నాయి. భవిష్యత్ అవసరాలను దృష్టి లో ఉంచుకొని ప్రభుత్వం కొన్ని నిమయనిబంధనలు అందులో పొందుపరిచారు. మునిసిపల్ కార్పొరేషన్, మునిసిపాలిటీ-, గ్రామపంచాయతీల పరిధిలో చెట్లను పరిరక్షించి వాతావారణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు రెవెన్యూ, అటవీ శాఖ, గ్రామపంచాయతీ అధికారులు కృషి చేయాలి. ఎవరైనా చెట్ల యజమానిచెట్లను తన అవసరాల కోసం పడ గొట్టాలనుకుంటే అధికారుల నుంచి అనుమతిపొందాలి. చెట్లను నరికివేసిన 30 రోజుల వ్యవధిలో సమీప ప్రదేశంలో రెండు మొక్కలు నాటాల్సి ఉంటుంది. సంబంధిత అధికారులకు అప్పగించిన బాధ్యతలను క్షేత్రస్థాయిలో అమలు చేయకపోవడంతో గ్రామాల్లోని సహజ అటవీ వృక్ష సంపద తగ్గుతున్నది. బొగ్గుబట్టీల వ్యాపారులు గ్రామశివారు భూముల్లోని చెట్లను నరికించి కాల్చడంతో తయారైన బొగ్గును ఇతరప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా సమీపగ్రామాల్లో వాతావరణ కాలుష్యం పెరుగుతున్నది. నీటి కలుషితంపై నియంత్రణ భూగర్భజలాలు కలుషితం కాకుండా నియంత్రించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి.

# అడవిదొంగలపై ఆలస్యంగా చర్యలు

## ఇప్పటికే నష్టపోయిన సంపద ఎంతో?

ఆదిలాబాద్,ఆగస్ట్19 (ఆర్ ఎన్ఎ): అడవుల జిల్లా ఆదిలాబాద్‌ను అందిన కాడికి దోచుకున్నారు. అడవులను పూర్తిగా ధ్వంసం చేశారు. వన్యప్రాణులను ఇష్టం వచ్చినట్లుగా వేటాడారు. ఆదిలాబాద్ జిల్లా అంటే దట్టమైన దండకారణ్యంతో ఒకప్పుడు అడవుల జిల్లాగా పేరు ఉండేది. ఆకాశాన్ని ముద్దాడే టేకు వృక్షాలతో కనుచూపు మేర పచ్చని చెట్లతో, పక్షుల కిలకిలరావాల, చెంగుచెంగున ఎగిరే జింకలతో అహ్లాదకరంగా ఉండేది. స్మగ్లర్ల, వేటగాళ్ల ధన దాహానికి అటవీశాఖ అధికారుల అవినీతి, అక్రమాలు తోడవడం తో అడవి తల్లి నేలకొరగగా, వన్యప్రాణులు అంతరించిపోయే దుర్భర పరిస్థితి దాపురించింది. కవ్వాల్ అభయారణ్యంతోపాటు జిల్లాలోని ఇతర అటవీ ప్రాంతాల నుంచి టేకుతోపాటు ఇసుక, రాయి, మొరం అక్రమంగా తరలిస్తున్నారు. ఈ విషయం అంతా కింది స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు తెలిసినప్పటికీ మామూళ్లు తీసుకుని మౌనంగా ఉంటున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అటవీశాఖ చెక్‌పోస్టుల్లోని సిబ్బంది అడవుల నుంచి అక్రమ కలప, ఇసుక, రాయి, వన్యప్రాణుల మాంసాన్ని తరలించకుండా చర్యలు తీసుకోవాల్సి ఉండగా వాటిని ఆ వాహనాల నుంచి డబ్బులు తీసుకు ని వదిలిపెట్టడంతోపాటు- ఇతర వాహనాల నుంచి కూడా ఎంతో కొంత ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రిజర్వ్డ్ ఫారెస్టులో చెరువుల నిర్మాణాలు చేపట్టరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ పెంబి రిజర్వ్ ఫారెస్టులో చెరువులను నిర్మించారు. జిల్లా విస్తీర్ణంలో ఒకప్పుడు 40 శాతం ఉన్న అడవి ఇప్పుడు చాల తక్కువ శాతంలో ఉంది. జిల్లా నుంచి ప్రతి రోజు లక్షలాది రూపాయల విలువ చేసే టేకు కలప కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్ అక్రమంగా తరలిపోతుంది. ఆదిలాబాద్ టేకు కలపకు ఇ తర ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉండడంతో స్మగ్లర్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. కోట్లాది రూపాయల కలప అ క్రమంగా తరలిపోతుంటే లక్షలాది రూ పాయల అక్రమ కలపను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకుంటున్నా రు. జింక, దుప్పులు, అడవి పంది తదితర వన్యప్రాణులను వేటగాళు హతమార్చి మాంసాన్ని కరీంనగర్, వరంగల్, హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. జిల్లాలో కలప స్మగ్లర్లు, వన్యప్రాణుల వేటగాళ్లు ఎవరూ, వారు ఎక్కడికి సరఫరా చేస్తున్నారనే విషయాలు అటవీశాఖ అధికారులకు తెలిసినప్పటికీ వారు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి పట్టించుకోడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అటవీ ప్రాంతంలోని 2 వందల ఎకరాల్లోని కోట్లాది రూపాయల విలువ చేసే టేకు వృక్షాలను గిరిజనులు పోడు వ్యవసాయం పేరిట నరికివేశారు.వందలాది ఎకరాల్లోని వేలాది టేకు వృక్షాలను నరికి అక్రమంగా కలపను ఇతర ప్రాంతాలకు ఇప్పటికే తరలించుకు పోయారు. అటవీ సంపద నాశనం కావడానికి కారకులైన ఆ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అడవిని, కవ్వాల్ అభయారణ్యం నుంచి చిన్న కర్ర కూడా బయటకు వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. గతంతో పోలిస్తే భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. ఎలాంటి అక్రమాలకు పాల్పడ్డా కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు.

## విద్యార్థులు భాగస్వాములు కావాలి

కరీంనగర్,ఆగస్ట్19(నేటినిజం ప్రతినిధి): విద్యార్థులు హరితహారంలో భాగస్వాములు కావాలనీ, ఇందులో భాగంగా తమ ఇంటి ఆవరణలో విరివిగా మొక్కలు నాటి పెంచాలని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పిలుపు నిచ్చారు. మొక్కలు నాటితే రాబోయే తరానికి కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. ఈత, తాటి, కర్జూర చెట్లను నరికితే వారిపై కేసులు తప్పవన్నారు. ప్రతీ గ్రామానికి 40 వేల మొక్కలు నాటి లక్ష్యాన్ని పూర్తి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతానికి పంచాయతీ కార్యదర్శులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో మొక్కలు నాటేందుకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేసుకోవాలన్నారు.

## అధికారుల ఉదాసీనత

### విచ్చలవిడిగా బోర్ల తవ్వకాలు

నల్గొండ,ఆగస్ట్19(ఆర్ఎన్ఎ): అధికారుల్లో నెలకొన్న ఉదాసీనత వైఖరిని కొందరు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా వాల్టాచట్టం క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. బోరుబావుల తవ్వకం, చెట్లనరికివేత, నదులు, వాగుల నుంచి ఇసుకతీత, తాగునీటి వనరుల కలుషితం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టపడక పోగా, వాల్టా చట్టంలోని నియమనిబంధనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వర్షాభావంతో చాలాచోట్ల ఇష్టం వచ్చినట్లుగా బోర్ల తవ్వకం చేపడుతున్నారు. బోరుబావుల రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం ప్రతిబావి యజమానీ 10 రూపాయలను రెవెన్యూ కార్యాయలంలో చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. బోరు తవ్వకం సమంలో సమీపంలోని మరోబోరు, బావికి కనీసం 200 మీటర్ల దూరం పాటించాలి. కొత్తగా బోరుబావి వేసుకునే రైతు అధికారులకు సమాచారం ఇవ్వడం ద్వారా శాస్త్రీయపద్ధతులను అనుసరించి జియాలాజికల్ అధికారులు సర్వే నిర్వహిస్తారు. అధికారులు సూచించిన ప్రదేశంలో బోరుబావి పడకుంటే రూ.10వేల వరకు బాధిత రైతుకు బీమా సౌకర్యం లభిస్తుంది. అయితే రైతుల్లో నెలకొన్న అవగాహన లోపంతో తమ ఇష్టానుసారంగా బోరుబావులు తవ్వించి ఆర్థికంగా నష్టపోతున్నారు. రిగ్గుల రిజిస్ట్రేషన్ బోరుబావులు తవ్వే రిగ్గుల యజమాని రూ.10వేలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. రిజిస్ట్రేషన్ లేకుండా బోరుబావులను తవుతున్న రిగ్గులను అధికారులు సీజ్‌చేయాల్సి ఉంటుంది. అలాంటి చర్యలేవీ లేకపోవడంతో రిగ్గుల యాజమాన్యాలు తమకు నచ్చిన ప్రదేశంలో బోరుబావి తవ్వకాలు చేపట్టి రైతుల నుంచి వేలాది రూపాయాలు వసూలు చేస్తున్నారు. పర్యావరణం, భూగర్భజలాలు, సహాజవృక్షసంపద పరిరక్షణ కోసం వాల్టా చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. అమలులో పారదర్శకత కొరవడి ఉల్లంఘన చర్యలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారుల మధ్య అవగాహన లోపంతో చట్టం ఉల్లంఘనదారులపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వెలువడుతున్నాయి. భవిష్యత్ అవసరాలను దృష్టి లో ఉంచుకొని ప్రభుత్వం కొన్ని నిమయనిబంధనలు అందులో పొందుపరిచారు. మునిసిపల్ కార్పొరేషన్, మునిసిపాలిటీ-, గ్రామపంచాయతీల పరిధిలో చెట్లను పరిరక్షించి వాతావారణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు రెవెన్యూ, అటవీ శాఖ, గ్రామపంచాయతీ అధికారులు కృషి చేయాలి. ఎవరైనా చెట్ల యజమానిచెట్లను తన అవసరాల కోసం పడ గొట్టాలనుకుంటే అధికారుల నుంచి అనుమతిపొందాలి. చెట్లను నరికివేసిన 30 రోజుల వ్యవధిలో సమీప ప్రదేశంలో రెండు మొక్కలు నాటాల్సి ఉంటుంది. సంబంధిత అధికారులకు అప్పగించిన బాధ్యతలను క్షేత్రస్థాయిలో అమలు చేయకపోవడంతో గ్రామాల్లోని సహజ అటవీ వృక్ష సంపద తగ్గుతున్నది. బొగ్గుబట్టీల వ్యాపారులు గ్రామశివారు భూముల్లోని చెట్లను నరికించి కాల్చడంతో తయారైన బొగ్గును ఇతరప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా సమీపగ్రామాల్లో వాతావరణ కాలుష్యం పెరుగుతున్నది. నీటి కలుషితంపై నియంత్రణ భూగర్భజలాలు కలుషితం కాకుండా నియంత్రించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి.

## ఉపాధి కూలీలందరికి పనులు

నిజామాబాద్,ఆగస్ట్19(ఆర్ఎన్ఎ): గ్రామాల్లోని కూలీలందరికి ఉపాధి కల్పిస్తామని అధికారులు అన్నారు. హరితహారంలో భాగంగా ఈ ఏడాది జూన్‌లో ఉపాధిహామి పథకం ద్వారా జిల్లాలో మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. గ్రామ స్థాయిల్లో అవసరమయ్యే మొక్కలను గుర్తించి వాటిని సరఫరాచేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. నిమ్మ, దానిమ్మ, ఉసిరి, జామ వంటి పండ్ల మొక్కలను కూడా సరఫరాచేసేందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం 80 శాతం పూర్తయిందని డీఆర్డీఏ పీడీ తెలిపారు. ప్రతీ గ్రామంలో పూర్తయిన మరుగుదొడ్ల వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఆన్‌లైన్‌లో పొందపర్చడంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ఉపాధి పనుల కల్పన, వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లుల చెల్లింపుల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అన్న విషయాలను గ్రామస్థులను అడిగి తెలుసు కున్నారు.

# తెలంగాణలోనూ బీజేపీ జెండా



చిత్రమైదానంలో బీజేపీ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతున్న పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు జేపీ నడ్డా

హైదరాబాద్, ఆగస్టు 19: దక్షిణభారతానికి ముఖద్వారమైన తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తామని, ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబపాలనకు చరమగీతం పాడుతామని బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రకటించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని, ఆరోగ్యశ్రీని నిలిపివేశారని, పేదలకు వైద్య సేవలు అందడం లేదని, అవినీతి పెచ్చుమీరిందని ఆయన ఆరోపణలు చేశారు. ఆదివారం హైదరాబాద్ ఎగ్జిబిషన్ మైదానంలో బీజేపీ నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీయేతర పార్టీలన్నీ కుటుంబాల ఆధిపత్యంలో ఉన్నాయని, ఈ పార్టీలో ప్రజాస్వామ్యం ఉండదని, సామాన్య కార్యకర్తలు ఉన్నత స్థానాలకు రాలేరని చెప్పారు. ఈ సభలో టీడీపీకి చెందిన ఎంపీ గరికపాటి రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో టీడీపీ నేతలు కోనేరు సత్యనారాయణ, బోట్ల శ్రీనివాస్, ముప్పా సత్యనారాయణ, నందీశ్వర్ గౌడ్, సామ రంగారెడ్డి, జగన్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, సాదినేని శ్రీనివాసరావు, శోభారాణి, పాల్వాయి రజనికుమారి, శ్రీకాంత్ గౌడ్, శ్రీలలిత రెడ్డి, లంకల దీపక్ రెడ్డి, బేగ్, అంజయ్య యాదవ్, బాబూరావు నాయక్, ఊకే అబ్బయ్య, ఈగ మల్లేశం, వెంకటేశ్వరరావు, కోనేరు చిన్ని, ఎర్ర శేఖర్, శ్రీకళ రెడ్డి, విజయపాల్ రెడ్డి తదితరులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా జేపీ నడ్డా మాట్లాడుతూ రాష్ట్రంలో టీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్‌కు చెందిన చాలా మంది నేతలు బీజేపీలో చేరేందుకు ఉత్సాహంగా ముందుకు రావడాన్ని స్వాగతించారు. రాష్ట్రంలో నిరంకుశ పాలనను అంతమొందించాలంటే

బీజేపీ నాయకత్వంలో పోరాడాలన్నారు. టీఆర్ఎస్‌ను వచ్చే ఎన్నికల్లో మట్టి కరిపిస్తామన్నారు. దేశంలో కాంగ్రెస్, టీడీపీ, టీఆర్ఎస్ ఇంకా ఎన్నో పార్టీలు ఉన్నాయి. వీటిల్లో కుటుంబ పెత్తనం నడుస్తోంది. సామాన్య నేతలు, కార్యకర్తలకు సరైన అవకాశాలు ఉండవు అని ఆయన అన్నారు. తాను కేసీఆర్ గురించి వ్యక్తిగత ఆరోపణలు చేయదలుచుకోలేదన్నారు. తెలంగాణలో మాత్రం టీఆర్ఎస్ పరిపాలన అధ్వాన్నస్థితికి చేరుకుందన్నారు. సచివాలయం కూల్చడమేంటని ఆయన ప్రశ్నించారు. ఒక వైపు ఆరోగ్యశ్రీకి నిధులు బకాయిలు ఉండడమేంటన్నారు. లక్షలాది మంది పేదలు బాధపడుతుంటే, కేసీఆర్ ఏమి చేస్తున్నారన్నారు. కాళేశ్వరం ఒక పవిత్ర క్షేత్రమని, ప్రాజెక్టు మాత్రం అంతా అవినీతి మయమని ఆయన చెప్పారు. సచివాలయానికి వాస్తుదోషమేంటని ఆయన ప్రశ్నించారు. వాస్తు దోషముంటే కూల్చేయడమేనా అని ఆయన అన్నారు. దుర్మార్గమైన పరిపాలనను సహించే ప్రసక్తిలేదన్నారు. మంత్రివర్గంలో ఒక మహిళ ఉన్నారా అని అడిగారు. అలాగే గిరిజన వర్గాలకు సరైన ప్రాతినిథ్యం ఉందా? అని ప్రశ్నించారు. కేంద్రం కోట్లాది ఇండ్లను మంజూరు చేస్తే, ఇక్కడ గృహ నిర్మాణం చతికిలపడిందన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ స్కీంలన్నీ అవినీతిమయమన్నారు. కేసీఆర్ చెప్పేదొకటి, చేసేదొకటి అన్నారు. చివరకు పచ్చదనం కోసం చేపట్టిన హరితహారంలో కూడా నిధుల దుర్వినియోగం జరుగుతోందన్నారు.

ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ఒక దేశం, ఒక జెండా, ఒక రాజ్యాంగం కల సాకారమైందన్నారు. కశ్మీర్ అభివృద్ధికి అడ్డంకిగా ఉన్నా 370వ అధికరణను రద్దు చేశామన్నారు. ఆయుష్మాన్‌భవ స్కీంకు మంచి ఆదరణ లభిస్తోందన్నారు. ఈ రోజు 12కోట్ల మంది ప్రజలకు వైద్యసేవలు అందుతున్నాయన్నారు. కుహనాలౌకికవాదుల ఆగడాలకు బీజేపీ సర్కార్ చెక్ పెట్టినట్లు చెప్పారు. బీజేపీ భావజాలాన్ని చూసి దేశంలోని అనేక రాష్ట్రాల్లో యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. రెండవసారి అధికారంలోకి వచ్చిన మోదీ సర్కార్ 60 రోజుల్లో అద్భుతమైన సంక్షేమ స్కీంలను అమలు చేస్తోందన్నారు. ఈ సమావేశంలో జేపీ నడ్డాను బీజేపీ నేతలు గజమాలతో సత్కరించారు.

### సమష్టిగా పనిచేయండి, జనంలోకి వెళ్లండి: నడ్డా

అంతకుముందు పార్టీ పదాధికారుల సమావేశంలో జేపీ నడ్డా మాట్లాడుతూ పార్టీ విస్తరణ, అభివృద్ధికి మార్గదర్శనం చేశారు. పార్టీ నేతలు, కార్యకర్తలు సమన్వయంతో సమష్టిగా పనిచేయాలన్నారు. అన్ని పార్టీల నేతలను పార్టీలోకి ఆహ్వానించాలన్నారు. క్రమశిక్షణతో పనిచేసి ప్రజల అభిమానాలను చూరగొనాలన్నారు. కేసీఆర్ అప్రజాస్వామిక పాలనపై పోరాటం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా బలహీనపడిందన్నారు. తెలంగాణలో పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలన్నారు. పార్టీ నేతలు జనంలోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని మమేకం కావాలన్నారు. బీజేపీలో ప్రజాస్వామ్యం దిగువ స్థాయి నుంచి పై స్థాయివరకు ఉందని, పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని ఆయన చెప్పారు. పదాధికారుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, కేంద్రమంత్రి జీ కిషన్ రెడ్డి, సీనియర్ నేతలు బండారు దత్తాత్రేయ, డీకే అరుణ, నల్లు ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్యకు ఇదే అదను

హైదరాబాద్, ఆగస్టు 19: కాశ్మీర్ విషయంలో ఇక తేలాల్సింది పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య మాత్రమే. దీనిని అంతర్జాతయ సమస్యను చేయడం ద్వారా పాక్ పీచమణచాలి. కాశ్మీర్‌పై నానాయాగీ చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటూ భారత్‌ను చికాకు పెట్టే పాక్ కుతంత్రాలకు దీటుగా జవాబివ్వాలి. పాక్ ఆక్రమిత కాశ్మీరీలు కూడా అక్కడ అణచివేతకు పోరాడుతున్నారు. తమను భారత్ కాశ్మీర్‌లో కలపాలని ఎప్టి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈ సమయంలో 370 ఆర్టికల్ రద్దు తరవాత పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజలు స్వచ్ఛందగా అక్కడి ప్రభుత్వానికి వ్యిరేకంగాగళం విప్పారు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులకు కృషి చేస్తూనే ఆక్రమిత కాశ్మీర్ స్వాధీనానికి అడుగులు వేయాలి. అలాగే దేశం యావత్తూ కేంద్రం తీసుకుంటున్న చర్యలు స్వాగతించాలి. జమ్మూ-కశ్మీర్ అంశంపై భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర మంత్రులు తమ స్వరాన్ని పెంచి, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లక్ష్యంగా చేసిన వ్యాఖ్యలు స్వాగతించాలి. నిజానికి తమ అజెండా ఇక పాక్ ఆక్రమిత కాశ్మీర్ అని చెప్పడం ద్వారా సమస్యపై పాక్‌కు సవాల్ విసిరారు. ఇంతకాలం కాశ్మీర్ సమస్యను అడ్డుగా పెట్టి అరాచకం చేస్తున్న పాక్‌కు కనువిప్పు కావాలి. ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని ఆపనంతకాలం పాకిస్థాన్‌తో చర్చలు అసాధ్యమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేసి పాక్ కుతంత్రాలను ప్రపంచానికి తెలియచేసారు. ఒకవేళ పాక్‌తో చర్చలు జరపాల్సి వస్తే అవి పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)పైనే ఉంటాయని హరియాణాలోని కల్కాలో జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన తేల్చి చెప్పారు. ఇది కాక మరో అంశంపై సంప్రదింపులు ఉండబోవని కుండ బద్దలుకొట్టారు. ఉగ్రవాదం ద్వారా భారత్‌ను అస్థిరపరిచి విచ్ఛిన్నం చేయాలని పాక్ కుట్ర పన్నుతోందని విమర్శించారు. అయితే వీటిని తిప్పికొట్టేందుకు నిర్ణయాలు ఎలా తీసుకోవాలో మన ప్రధాన మంత్రి ఆచరణలో చూపారు. పుల్వామాలో ఉగ్రవాద దాడి తర్వాత మన వైమానిక దళం పాకిస్థాన్‌లో బాలాకోట్‌పై దాడి చేసింది. అలాంటిదేమీ జరగలేదంటూ వ్యాఖ్యానించిన పాక్ ప్రధాన మంత్రి ఇమ్రాన్ ఖాన్.. ఇప్పుడు బాలాకోట్ కన్నా పెద్ద దాడికి భారత్ సిద్ధపడుతోందంటున్నారు. అంటే బాలాకోట్‌లో ఉగ్రవాద స్థావరంపై మన యుద్ధవిమానాలు బాంబులు వేసినట్లు ఆయన అంగీకరించినట్లే కదా అని వ్యాఖ్యానించారు. 370' రద్దు తర్వాత ఇప్పుడు ప్రజలు తమ జీవితకాలంలోనే పీవోకే భారత్‌లో విలీనం కావాలని మరో మంత్రి జితేంద్ర సింగ్ వ్యాఖ్యా నించారు. పాక్ అక్రమ కబ్జా నుంచి పీవోకేకి విముక్తి కల్పించి, భారత్‌లో అంతర్భాగంగా మార్చాలన్న సానుకూల ఆలోచనలను చేద్దావని పిలుపునిచ్చారు. పీవోకే రాజధాని ముజఫరాబాద్‌ను మనం స్వేచ్ఛగా సందర్శించే రోజు రావాలని ప్రార్థిద్దాం అని పేర్కొన్నారు. నిజానికి ఇటీవల కేంద్రం తీసుకున్న నిర్ణయాలు అమోఘం. ఇదే క్రమంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజల అణచివేతపై పోరాడాలి. అలాగే మన కాశ్మీర్‌లో అశాంతి రాజేస్తున్న ఉగ్రమూకలను చీల్చి చెండాడాలి. తాజాగా జమ్ము కశ్మీర్‌లో ఆంక్షలను ప్రభుత్వం పాక్షికంగా సడలించడంతో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పలు చోట్ల ఆందోళనలు చోటుచేసుకొని హింసకు దారితీశాయి. భద్రతా దళాలు ఆందోళనకారులను అదుపుచేసే క్రమంలో పలువురికి గాయాలయ్యాయి. దీంతో మళ్లీ ఆంక్షలు విధించారు. శ్రీనగర్‌లోని పలు ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఐదు జిల్లాలు జమ్ము, సాంబా, కథువా, ఉధంపూర్, రియాసీలో మొబైల్ ఇంటర్‌నెట్ సేవలను మరోసారి నిలిపివేశారు. ఇంటర్‌నెట్ సేవలను పునరుద్ధరించడంతో తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదులను ఏకాకులను చేస్తున్నామని, దీంతో వారికి ప్రజలను తప్పుదోవ పట్టించే అవకాశం లేకుండా పోయిందని డీజీపీ దిల్బాగ్ సింగ్ అన్నారు. రాష్ట్రంలో సానుకూల దృక్పథంతో అభివృద్ధి జరుగుతోందని, ప్రజలు కూడా దీనిని అర్థం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. పరిస్థితులు ఏమాత్రం చేయి దాటిపోకుండా భద్రతా బలగాలు కృషి చేస్తున్నాయన్నారు. ఇంత జరుగుతున్నా పాక్ తన ప్రేలాపనలు ఆపడం లేదు. భారత్ అణ్వస్త్ర హెచ్చరి కను ప్రపంచ దేశాలు తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందని పాక్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ అన్నారు. ఈ సమస్య కేవలం ఈ ప్రాంతానికి సంబంధించినది మాత్రమే కాదని, మొత్తం ప్రపంచానిదని ట్విటర్‌లో పేర్కొన్నారు. అణ్వస్త్రాలను మొదట ఉపయోగించరాదన్న ఆలోచనేదీ ప్రస్తుతానికి భారత్‌కు లేదని, పరిస్థితులను బట్టి నిర్ణయం మారవచ్చునంటూ భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఇమ్రాన్ ఈ ట్వీట్ చేశారు. మరోవైపు జమ్ము కశ్మీర్‌పై పోస్టింగులు పెడుతున్నారంటూ నాలుగు ఫేస్‌బుక్, ట్విటర్ అకౌంట్లను సస్పెండ్ చేయడంపై ఆ సంస్థలకు ఫిర్యాదు చేస్తామని పాక్ ఆర్మీ అధికార ప్రతినిధి ఆసిఫ్ గఫూర్ తెలిపారు. అకౌంట్ల సస్పెన్షన్ వెనుక ఆ రెండు సంస్థల ప్రాంతీయ ప్రధాన కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది హస్తం ఉందని ఆరోపించారు. మొత్తంగా కశ్మీర్‌లో పరిస్థితు లను చక్కదిదేందుకు గత నాలుగున్నరేళ్లుగా కేంద్రం తీసుకున్న చర్యలు విఫలం అయ్యేలా స్థానిక నేతలు, పాక్ ప్రేరేపిత సంస్థలు పనిచేస్తూ వచ్చాయి. పుల్వామా ఘటన వరకు పాక్ ప్రత్యక్ష,పరోక్ష చర్యలతో కాశ్మీర్ శాంతిని అడ్డుకుంటోంది. ఉగ్రమూకలను ధ్వంసం చేస్తే పాక్ యుద్దానికే తెగించింది. ఈ దశలో ఇక గట్టి నిర్ణయంతో ముందుకు సాగడమే మంచిది. పాక్ తీరును నమ్మడానికి లేదు. అందుకే ఇక ఈ సమస్యను తీవ్రంగానే గుర్తించి ఇదే అవకాశంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్‌లో భాగంగా చేసే యత్నాలు ఆరంభించాలి.

## చర్చలు జరిగితే పీఓకేపైనే

హర్యానా. ఆగస్టు 18: ఉగ్రవాదులకు మద్దతు పలకడం, ఉగ్రవాద చర్యలను పెంచి పోషించే విధానాలను మానుకునేవరకు పాకిస్తాన్‌తో ఎలాంటి చర్చలకు దిగేది లేదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో పాకిస్తాన్‌తో చర్చలేమన్నా జరపాలంటే అది కేవలం పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) పైనేనని ఆయన స్పష్టం చేశారు. హర్యానాలో ఈ ఏడాది అక్టోబర్ లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఆదివారం ఇక్కడ నిర్వహించిన బీజేపీ జన్ ఆశీర్వాద్ యాత్రను జెండా ఊపి ఆయన ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. జమ్మూకాశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి కల్పించిన ఆర్టికల్ 370 అధికరణను కేంద్ర రద్దు చేసిన నేపథ్యంలో పాకిస్తాన్ ఆందోళన చెందుతోందని ఆయన అన్నారు. 'తమకు సహాయం చేయమని పాకిస్తాన్ ఇపుడు వివిధ దేశాలను అభ్యర్థిస్తోంది. మేమేమైనా నేరం చేశామా? మమల్ని బెదిరించాలని (పాక్) ప్రయత్నిస్తోంది. ప్రపంచంలోని అగ్రదేశం అమెరికా సైతం కాశ్మీర్‌పై భారత్ తీసుకున్న నిర్ణయాన్ని చర్చలతోనే పరిష్కరించుకోవాలని పాకిస్తాన్‌కు మొట్టికాయ వేస్తూ స్పష్టం చేసింది' అని ఆయన అన్నారు. అసలు ఏ అంశంపై, ఎందుకు వాళ్ల (పాక్) తో తాము మాట్లాడాలి అని రక్షణ మంత్రి హర్యానా ముఖ్య మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, కేంద్ర మంత్రులు నరేంద్ర సింగ్ తోమర్, క్రిషన్ పాల్ గుర్జార్,రత్తన్ లాల్ కటారియా తోపాటు పలువురు రాష్ట్ర మంత్రులు, బీజేపీ ఎమ్మెల్యేలు పాల్గొన్న కార్యక్రమం లో మాట్లాడుతూ తీవ్ర స్వరంతో అన్నారు. పాకిస్తాన్ ప్రజలు సైతం భారత్-పాక్ మధ్య చర్చలు జరగాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. 'దేని గురించి మేం మాట్లాడాలి? ఏ అంశంపై మేం మాట్లాడాలి? అసలు ఎందుకు వాళ్లతో మాట్లాడాలి? ఒకవేళ వాళ్లతో మాట్లాడాల్సిన అవసరం వచ్చిందంటే ఉగ్రవాదులకు పాకిస్తాన్ గడ్డ నుంచి మద్దతును ఉపసంహరించుకున్నపుడే జరుగుతుంది' అని ఆయన స్పష్టం చేశారు.

# హిమాచల్‌లో వరద బీభత్సం..



సిమ్లా, ఆగస్టు 19: హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను వర్షాలు, వరదలు కుదిపేస్తున్నాయి. కొండచరియలు విరిగి పడుతున్నాయి.. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. తాజాగా ఆదివారం వరదలు కారణంగా రాష్ట్రవ్యాప్తంగా కనీసం 18మంది మరణించగారు. తొమ్మిది మందికి తీవ్ర గాయాలయ్యాయి.అధికార వర్గాల సమాచారం మేరకు.. సిమ్లాలో ఎనిమిది మంది మరణించగా.. కులు, సిర్మార్, సోలన్, చంబ జిల్లాల్లో ఇద్దరు చొప్పున మృతిచెందారు. ఉనా, లాహౌల్-స్పితి జిల్లాల్లో ఒక్కరు చొప్పున మరణించారు. సిమ్లా ఆర్టీసీ కార్యాలయం సమీపంలో కొండ చరియలు విరిగి పడడంతో ముగ్గురు దుర్మరణం చెందారు. సిమ్లా జిల్లాలోని నార్కండ్ ప్రాంతంలో భారీ వృక్షం ఇంటిపై కూలిన దుర్ఘటనలో ఇద్దరు నేపాలీలు మరణించగా ముగ్గురికి గాయాలయ్యాయి. తెల్లవారు ఝామున గోడ కూలిన దుర్ఘటనలో ఓ కార్మికుడు మరణించాడు.

ఇతన్ని బిహార్‌కు చెందిన రిషా అలంగా గుర్తించారు. హత్కొలి కెంచిలో హైవేపై వెళ్తున్న ట్రక్కుపై కొండచరియలు విరిగి పడడంతో ఒకరు మరణించారు. చంబ జిల్లాలో ఇల్లు కూలిన దుర్ఘటనలో ఇద్దరు మరణించినట్లు జిల్లా ఎస్పీ మోనిక భుటుంగూరు చెప్పారు. కులూలోని సుజ్వద్ నుల్లాలో వరద ప్రవాహానికి ఒకరు కొట్టుకుపోయారు. స్థానికులు కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. బలర్గాలో కొండల చరియలు విరిగిపడడంతో పర్యాటకుడొకరు దుర్మరం చెందారు.

సోలన్ జిల్లాలో భవనం కుప్పకూలిన దుర్ఘటనలో మరో ఇద్దరు దుర్మరం చెందినట్లు డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ రిచా వర్మ చెప్పారు.

### ఉప్పొంగుతున్న యమునా

న్యూఢిల్లీ: యమునా నదిలో వరద ఉధృతి క్రమంగా పెరుగుతుండటంతో దేశ రాజధాని ఢిల్లీ వాసులను ఆందోళనకు గురిచేస్తోంది. ఉత్తరాఖండ్, హర్యానా రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా యమునా నది ప్రమాదకర స్థాయికి మించి ప్రవహిస్తోంది. ఈ పరిస్థితుల్లో హర్యానాలోని హతినికుండ్ బ్యారేజీ నుంచి 4.30 లక్షలకుపైగా క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. దీంతో హర్యానా యమునా నగర్ జిల్లాలోని లోతట్టు ప్రాంతాలను అధికారులు ఖాళీ చేయించారు. దీంతో ఢిల్లీ యమునా నదీ పరీవాహక ప్రాంతాలలో ప్రమాద హెచ్చరికలను జారీ చేశారు. దేశ రాజధానిలో కూడా శనివారం రోజంతా అడపా దడపా తేలికపాటి వర్షపాతం నమోదు అవుతూ.. ఆదివారం కూడ కొనసాగింది. అయితే యమునా నదికి వరద, నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని.. మరింత వరద పెరిగితే ఎలా వ్యవహరించాలి.. నది ఒడ్డున, ముంపు ప్రాంతాల్లో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు సంబంధిత అధికారి ఒకరు వెల్లడించారు. వాయు కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడే ఢిల్లీ వాసులకు గాలి నాణ్యత పెరగడంతో ఒకింత ఊపిరి పీలుకుంటున్నారు. శనివారం ఢిల్లీలో కురిసిన వర్షం కారణంగా గాలి నాణ్యత మంచి పరిస్థితికి చేరుకుందని అధికారులు తెలిపారు.

# కాశ్మీర్‌లో రాజకీయ డ్రామాలకు తెర పడాలి

న్యూఢిల్లీ,ఆగస్ట్19(ఆర్ఎన్ఎ): బిజెపిని అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యంగా అక్కడి నేతలు ఇంత కాలం చేసిన రాజకీయ డ్రామాలకు తెరపడనుంది. కేంద్రం తీసుకుంటున్న శాంతి చర్యలకు ఇంతకాలం మెహబూబా ముఫ్తీ కూడా గండికొట్టారు. పూర్తి పాక్ అనుకూల విధానాలను నరనరాన జీర్ణించుకున్న హురియత్ నేతలు కాశ్మీర్‌లో శాంతి స్థాపనకు కేంద్రం చేసిన యత్నాలను గండికొట్టారు.అక్కడ 370 ఆర్టికల్‌ను అడ్డం పెట్టుకుని ఇంతకాలం హురియత్ నేతలు పాక్‌తో కలసి దేశ విద్రోహ చర్యలకు పాల్పడుతూ వచ్చారు. ప్రజలను రెచ్చగొడుతూ యువతను పక్కదారి పట్టిస్తున్నారు. కాశ్మీర్ అంశలో హురియత్ నేతలతోనే పాక్ ఎల్లవేళలా చర్చిస్తున్నారు. ఇక 370 రద్దతుఓ హురియత్ నేతలకు స్థానం లేకుండ ఆపోయింది. అలాగే అక్కడి నుంచి తరిమివేయబడ్డ వేలాది కాశ్మీర్ పండిట్లతో కూడా సమస్యలు చర్చించడం ద్వారా వారిలో ధైర్యం కల్పించాలి. తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయంతో కాశ్మీర్‌లో అసలు జరుగుతున్నదేమిటో ప్రపంచానికి తెలిసింది. నిజానికి పండింట్లను ముందుగా వారిని తమ స్వస్థలాలకు పంపి రక్షణ కల్పించాలి. హురియత్ నేతలు ఒక్కరే కాశ్మీర్ ప్రజలు కాదని గుర్తుంచు కోవాలి. కనీస మర్యాద, గౌరవం లేకుండా తామేదో ఇతర దేశస్థుల మాదిరిగా ఇంతకాలం హురియత్ నేతలు వ్యవ హరిస్తూ వచ్చారు. ఇంతకాలం వారి పెడధోరణికి నిదర్శనంగా గుర్తుంచుకోవాలి. అతివాద హురియత్ నాయకుడు సయ్యద్ అలీషా గిలానీ తదితరులు విచ్ఛిన్నకర ధోరణితో కాశ్మీర్‌లో మరింత ఆజ్యం పోస్తూ వచ్చారు. వారంతా కావాలని పాక్ కొమ్ముకాస్తూ భారత్‌లో వేర్పాటువాద కార్యకలాపాలకు మద్దతు పలికారు. వీరంతా తాము అనుకున్న రీతిలో కాశ్మీర్ నడవాలని అనుకున్నారు. పాక్ వీరికి భారత్ వ్యతిరేక ఉగ్రవాదాన్ని నూరిపోస్తోంది. 370 ఆర్టికల్ కాశ్మీర్ అభివృద్దికి అడ్డుగా నిలవడమే గాకుండా కాశ్మీరీ పండింట్లకు చోటులేకుండా చేసింది. దీనిరద్దుతో ఇప్పుడు

### పండిట్లలో భరోసా నింపాలి

### పాక్ దుశ్చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

పండిట్లు తమ స్వస్థలాలకు చేరుకునే అవకావం వచ్చింది. ముందు పండిట్లను కాశ్మీర్‌లో స్వేచ్ఛగా జీవించే చర్యలు తీసుకోవాలి. అలా చేస్తేనే కాశ్మీర్ అందరిదన్న భావన ఉంటుంది. కాశ్మీరీ పండిట్లను జాడ లేకుండా తరిమేసినా గత ప్రభుత్వాలు ఏనాడూ అక్కడ నివారణ చర్యలు తీసుకుని అక్కడి ప్రజలను భారత్‌తో మమేకం చేయలేకపోయింది. రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి విషయాల్లో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూ వచ్చాయి. ఎలాగో అక్కడ అధికార భాగస్వామ్యాన్ని సాధించిన బిజెపి కఠినంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించడంలో చొరవ తీసుకున్న దానిని విఫలం చేశారు. పాక్ పాలకులతో స్నేహం పెంచుకోవడం ద్వారా తీవ్రవాద గ్రూపులు కాశ్మీర్‌ను నిత్యం కల్లోల క్షేత్రంగా రగిలిస్తూనే ఉన్నారు. అందువల్ల ముందుగా కాశ్మీర్ నుంచి తరిమివేయబడ్డ పండిట్లను ఇతర ప్రాంత ప్రజలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అలా చికిత్సకు శ్రీకారం చుట్టాలి. అప్పుడే మిగతా వర్గాల ప్రజలు కూడా విశ్వాసంలోకి తీసుకునే ప్రయత్నం చేయాలి. ఇందుకోసం కొంత కఠిన వైఖరినే కేంద్రం అవలంబించాలి. ఇక్కడ శాంతి కోసం చేసే ప్రతి ప్రయత్నాన్నీ ఇక్కడ తీవ్రవాదులు ఎగదోస్తూ చిచ్చు రేపుతున్నారు. రాజకీయ లబ్దికి వీటిని ఉపయోగించుకుంటున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా వ్యూహాలు ఉండాలి. నరేంద్రమోదీ ప్రభుత్వం కాశ్మీర్ సమస్య, కాశ్మీర్ పట్ల వివేకవంతమైన వైఖరితో ముందుకు వెళ్లడం స్వాగతించాలి. ప్రధాని మోడీ ప్రయత్నాలు ఫలించాలంటే ప్రతిపక్షం కూడా ఆయనకు బాసటగా ఉండాలి. అయితే పక్కలో బల్లెంలా ఉన్న పాక్ పాలకులు కాశ్మీర్‌లో ఆజ్యం పోస్తూ ఉగ్రవాదులను ఎగదోస్తున్నారు. భారత్‌లో అలజడి సృష్టించేందుకు పాక్ చేస్తున్న ప్రయత్నాలు ఈ నాటివి కాదు. భారత్ నుంచి విడివడ్డ నాటి నుంచి అంటే 1947 నుంచి కుట్రలు వస్తుతూనే ఉంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టించి తీవ్రవాదులను దేశం దాటించాలని అక్కడి సైన్యం చూస్తోంది. సరిహద్దుల్లో తీవ్రవాదులను చొప్పించేందుకు సిద్దంగా ఉన్న పాక్ సైన్యం కాల్పుల ద్వారా తరచూ దృష్టి మరల్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. సరిహద్దులో పాకిస్తాన్ పదేపదే కాల్పులకు తెగబడుతున్న తీరు దాని కుత్సిత బుద్ధికి నిదర్శనంగా చెప్పుకోవాలి. పాక్‌కు మాటలతో సమాధానం చెప్పలేమని గతానుభవాలను బట్టి తెలుసుకోవాలి. పాక్‌లో అంతర్గ సంక్షోభాలు వచ్చినప్పుడల్లా ఇలా భార్తపైకి దాడులకు దిగుతారు. పాకిస్తాన్ ప్రజలను రెచ్చగొట్టేందుకే కాశ్మీర్ విషయంలో ఎప్పుడూ వివాదం సృష్టిస్తూనే ఉంటారు. ఆక్రమిత కాశ్మీర్ ఇప్పటికీ ఈ సమస్య రాజుకుంటూనే ఉంది. దౌత్యపరంగా తప్పటడుగులు వేయడంతో భారత్‌కు తిప్పలు తప్పలేదు. ఇప్పటికైనా మోడీ దీని పరిష్కారాన్ని చేతల్లోకి తీసుకోవడం ద్వారా శాశ్వత పరిష్కారానికి తెగువ చూపారు.

# కిసాన్ సమ్మాన్ నిధికి సవాలక్ష సవాళ్లు

### 70శాతం మంది రైతులకు అందని సాయం

హైదరాబాద్,ఆగస్ట్19 (ఆర్ఎన్ఎ): ఒకే కుటుంబంలో ఇద్దరు ఉండి ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన రైతులకు ప్రధానమంత్రి కృషి సమ్మాన్ నిధి కింద పెట్టుబడి సాయం అందనుందని అధికారులుతెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో రైతులను అర్హులుగా గుర్తించారు. ఈ మేరకు వ్య వసాయ శాఖ అధికారులు సమగ్ర నివేదికను రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. వీరిని పీఎం కిసాన్ పథకానికి అర్హులుగా వ్యవసాయ శాఖ అధికారులు నివేదిక రూపొందించారు. మొదటి విడత సర్వేలో ఒకే కుటుంబంలో ఒక్క రైతుకు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయం వల్ల కొందరు రైతులు అర్హులుగా వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించారు. గ్రామాల్లో ఆదాయ పన్ను కట్టేవారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, సంస్థల పేరుతో భూములు కలిగి ఉన్నవారు, పది వేలకు మించి పింఛన్ పొందుతున్నవారు, ఒకే కుటుంబానికి ఐదు ఎకరాలకు మించి భూములు ఉన్నవారు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీలు, కార్పొరేషన్ మేయర్లు, ఉద్యోగ విరమణ పొందినవారు, వృత్తినిపుణులైన డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, చార్టెట్ అకౌంటెంట్లను మినహాయించి సమగ్ర సర్వే నిర్వహించిన అనంతరం మొదటి విడత లబ్దిదారులను ఎంపిక చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించారు. అయితే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి కృషి సమ్మాన్ నిధి' పథకంపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం కింద ప్రభుత్వం విధించిన నిబంధనలపై రైతుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పథకం కింద దాదాపు 70శాతం మంది రైతులకు అన్యాయం జరుగుతోంది. ఒకే రేషన్‌కార్డులో ఇద్దరు లేదా ముగ్గురు ఉన్న రైతు కుటుంబీకులకు ఈ పథకం వర్తించదు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు, ఉద్యోగ విరమణ పొందని వారికి కూడా వర్తించడంలేదు. ఐదు ఎకరాలు, ఆపైన భూమి కలిగి ఉన్నా ఈ స్కీమ్‌కు రైతు అర్హుడు కాదు. ఇచ్చే రూ. 6వేలకు పలు నిబంధనలు విధించడం వల్ల రైతుల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఐదు ఎకరాల భూమి కంటే లోపు ఉన్న రైతులే అర్హులని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. వ్యవసాయశాఖ అధికారులు గ్రామాల్లో అర్హుల జాబితాలను ప్రచురించడంపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

ఏపీ వార్తలు

# అవినీతి రహితం



విజయవాడ, ఆగస్టు 19: అవినీతి, లంచగొండితనం ఊసే లేని రాష్ట్రాన్ని చూడాలన్నది తన కల అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చెప్పారు. 'నాకొక కల ఉంది'.. అని చెప్పిన మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ మాటలు తనకు స్ఫూర్తిదాయకమన్నారు. అమెరికాలోని డల్లాస్‌లో ప్రవాసాంధ్రులతో భారత కాలమానం ప్రకారం ఆదివారం తెల్లవారుఝామున 4.30 గంటలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నం పెడుతున్న రైతు ఆకలి బాధతో కనుమూయకూడదనీ, ఏ ప్రభుత్వ పథకమైనా లంచం, వివక్ష లేకుండా పేదవాడికి అందుబాటులోకి రావాలన్నదీ తన కల అంటూ వివరించారు. రాష్ట్రంలో ప్రతి ఎకరానికి కాల్వల ద్వారా సాగునీరు అందించాలన్నది తన కల అన్నారు. పల్లెలు కళకళలాడాలని, అక్కడి ప్రభుత్వ పాఠశాలల్లో మంచి చదువులు ఉండాలని, వైద్యం ఖర్చు భరించలేక చనిపోయే పరిస్థితి పేదవాడికి రాకూడదని, పేదరికం వల్ల తల్లి తన బిడ్డలను చదివించలేని స్థితి ఉండకూడదన్నది తన కల అని చెప్పారు. పాలకులు మనసు పెడితే చేయలేనిది ఏదీ లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అమ్మఒడి, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ, పేదలకు ఇళ్లపట్టాల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. మహాత్మా గాంధీ జయంతి నాటికి గ్రామ సచివాలయాలు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, మద్యపాన నిషేధం, బెల్టుషాపుల మూసివేత, నామినేటెడ్ పదవుల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్ వంటివి అమలు చేయాలని నిర్ణయించామన్నారు. పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇచ్చేలా చట్టం చేశామన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా అభివృద్ధి పనుల టెండర్ల విషయంలో న్యాయసమీక్ష చేపట్టాలని నిర్ణయించామన్నారు. దేశంలో కనీవినీ ఎరుగని విధంగా రివర్స్ టెండరింగ్ విధానాన్ని తీసుకొచ్చామన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని తప్పనిసరి చేస్తున్నామని చెప్పారు. అవకాశం ఉన్నా గత ప్రభుత్వం తక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేయలేదని, 13నెలలుగా విద్యుత్ పంపిణీ సంస్థలకు బిల్లులు చెల్లించలేదన్నారు. దాదాపు 20వేల కోట్ల రూపాయలు బకాయి పడిందన్నారు. కనీసం ఏడాదికి ఒకటి,రెండుసార్లైనా రాష్ట్రానికి రావాలని ప్రవాసాంధ్రులను ఆయన కోరారు. ప్రభుత్వం, ప్రవాసాంధ్రులు కలిపి రాష్ట్రాన్ని బాగు చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఒక పోర్టల్ ప్రారంభిస్తున్నామని, ఇది నేరుగా సీఎంవోతో అనుసంధానమై ఉంటుందన్నారు. ఎవరైనా ప్రవాసాంధ్రులు పెట్టుబడులు పెట్టాలనుకుంటే పోర్టల్ ద్వారా చెప్పవచ్చన్నారు. పోర్టల్ పర్యవేక్షణకు ఒక అధికారిని నియమిస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వివరించారు.

చరిత్రను మార్చే దిశగా అడుగులు

మొన్నటి ఎన్నికల్లో ప్రవాసాంధ్రులు పోషించిన పాత్ర చాలా గొప్పదని ముఖ్యమంత్రి ప్రశంసించారు. చారిత్రక విజయం వెనుక మీ కృషి ఉందన్నారు. మీ ప్రేమకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. అమెరికన్లను మించి భారతీయులు, తెలుగువారు ఎదుగుతున్న తీరు గర్వకారణమన్నారు. అమెరికా అభివృద్ధి వెనుక తెలుగువారి కృషి ఉందని స్వయంగా ఆ దేశాధ్యక్షుడే చెప్పారని గుర్తుచేశారు. మాతృభూమిని మీరు గౌరవిస్తున్న తీరు చూసి ముచ్చటేస్తోందన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం పెంచేలా తమ రెండున్నర నెలల పాలనలో విప్లవాత్మక చర్యలు చేపట్టామన్నారు. చరిత్రను మార్చే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఆర్థికం, రాజకీయం, సామాజికంగా ప్రతి మనిషి, ప్రతి కుటుంబ గౌరవాన్ని పెంచేలా నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. తొలి అసెంబ్లీ సమావేశాల్లో 19 బిల్లులు తీసుకొచ్చామని ఆయన ఉదహరించారు. మన సోదర రాష్ట్రం తెలంగాణతో సఖ్యత పెంచుకుంటున్నామని, సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను కృష్ణా ఆయకట్టు ప్రాంతాలకు తరలిస్తున్నామని చెప్పారు. పరిశ్రమలకు రెడ్‌కార్పెట్ వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి అనుకూల వాతావరణం కల్పించామన్నారు. పారిశ్రామిక రంగంలో భారీ పెట్టుబడులు వచ్చేలా నిజాయతీతో కూడిన నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. పారదర్శక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇది మీ ప్రభుత్వం అని గుర్తుపెట్టుకోవాలని, రాష్ట్రానికి రావాలని ప్రవాసాంధ్రులను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆహ్వానించారు.

# రక్తనిధి నిల్వలో నిర్లక్ష్యం తగదు

## ప్రోత్సాహంతో పాటు కేంద్రాలను పెంచాలి

విజయవాడ,ఆగస్ట్19 (ఆర్ ఎన్ఎ): సురక్షితమైన రక్తం అందుబాటులో ఉండేలా చూడడానికి, జిల్లాకొక ప్రభుత్వ రక్త నిధి కేంద్రం స్థాయి పెంచడం ద్వారా నాణ్యమైన సేవలందించాలని సిఫార్సు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఇప్పటి వరకు జిల్లాలో అలాంటి రక్త నిధుల ఏర్పాటు అంతంతమాత్రంగానే ఉన్నాయి. రక్తం సేకరించిన తేదీ, దాతపేరు, చిరునామా, వయస్సు, బరువు, హిమోగ్లోబిన్(హెచ్‌బీ) శాతం, రక్తం గ్రూపు మొదలైన అంశాలను సూచిస్తూ రక్తదాతల రిజిస్టర్‌ను రక్త నిధి కేంద్రాలు నిర్వహించాలి. ఆరోగ్యంగా ఉండి రక్తదానానికి ఒప్పుకున్న దాత నుంచి మాత్రమే రక్తం సేకరించినట్టు సంచులపై సూచికలు అతికించాలి.

అంతేకాక నిర్ణీత ప్రమాణాలు లేని రక్త నిల్వలను నాశనం చేసేందుకు, రక్తమార్పిడి ద్వారా అంటురోగాలు ప్రబలకుండా చూసేందుకు ఇది దోహద పడుతుంది. దీనివల్ల రోగులకు అనుకూలంకాని రక్తం ఇచ్చే ప్రమాదం ఉండదు. జిల్లాలోని రక్త నిధి కేంద్రాలను కలుపుకుని రక్త నిధులన్నింటిలోనూ సేకరించిన రక్తపు యూనిట్లు–, నిర్ణీత గడువులోగా ఉపయోగించకపోవడం వల్ల పడేయాల్సి వస్తోందని ఆడిట్ అధ్యయనంలో తేలింది. రక్తానికి బదులు కచ్చితంగా అవసరమైన భాగాలను మాత్రమే ఉపయోగించడం వల్ల రక్తాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవడం అవసరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పష్టం చేసింది.

# శ్రీ వరిసాగుపై చైతన్యం రావాలి

## రైతులు అవగాహన పెంచుకోవాలి

గుంటూరు,ఆగస్ట్19 (ఆర్ ఎన్ఎ): శ్రీ వరిసాగు యాజమాన్య పద్ధతులపై రైతులుఅవగాహన పెంచుకోవాలని పలువురు వ్యవసాయ వేత్తలు తెలిపారు. శ్రీవరి సాగు నారు నాటడం, విత్తనాలు ఎద జల్లడం రెండు విధాలుగా చేసుకోవచ్చన్నారు. నీటి యాజమన్య పద్ధతులే ప్రధానం అన్నారు. తక్కువ నీటితో ఎక్కువ ప్రయోజనం శ్రీ వరిసాగు విధానంగా వివరించారు. నత్రజని చాలా తక్కువ మోతాదులో వాడాలని, సేంద్రియ ఎరువులనే వినియోగించాలన్నారు. డెల్టా ప్రాంతంలో నీటి ఎద్దడి తక్కువగా ఉన్నందున, తక్కువ నీటిని వినియోగిస్తూ ఎక్కువ విస్తీర్ణంలో శ్రీ వరిసాగు ద్వారా అధిక దిగుబడులు సాధించొచ్చన్నారు. ఈతరహాలో బళ్ళారిలో ఎకరాకు 66బస్తాల దిగుబడి సాధించగా, దుగ్గిరాల మండలం చిలువూరులో 48బస్తాలు, బుర్రిపాలెం రైతు 44బస్తాలు దిగుబడులు సాధించినట్లు వివరించారు. రైతు ప్రయోజనాలకు అనుగుణంగా నూతన వ్యవసాయ పద్ధతుల పట్ల అవగాహన కార్యక్రమాల ఏర్పాటు చేయడం పట్ల, రైతులు నిర్వాహకులను అభినందించారు. నీటి యాజమాన్య పద్ధతులు, సేంద్రియ ఎరువుల వాడకం, వరినాటే సమయంలో మొక్కకు, మొక్కకు మధ్య నిర్దేశించిన దూరం అమలు చేయడం వంటి మెళకువలు పాటించడం ద్వారా శ్రీ వరిసాగులో అధిక దిగుబడులు సాధించొచ్చని వివరించారు. రైతు వ్యవసాయ ప్రయోజనాలకు అద్దంపడుతూ, శ్రీ వరిసాగుకు, ఎన్‌ఆర్‌ఐపి-003-రవి రకం విత్తనం వినియోగించాలని, నేల చదునుగా ఉండాలన్నారు. పొలంలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వరి నాట్ల విషయంలో ఒకమొక్క నాటాలని, మొక్కల మధ్య నిర్దేశించిన దూరం పాటించాలన్నారు.

# సంస్కరణల పేరుతో పన్నుల భారం

## ప్రజల సంక్షేమంలో తీరని నిర్లక్ష్యం

అనంతపురం,ఆగస్ట్19 (ఆర్ ఎన్ఎ): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంకు సంస్కరణల అమలులో భాగంగా పేద ప్రజలపై పన్నుల భారం మోపి, పేదల నడ్డి విరుస్తున్నాయని పలు ప్రజా సంఘాలు విమర్శించారు. స్థానిక సంస్థలు విధించాల్సిన పన్నులను ప్రభుత్వాలు విధించడం చట్టవిరుద్ధమన్నారు. నీటి, చెత్త పన్నులు పెంచుతూ వీధి కొళాయిలను తీసివేస్తున్నారని, చెత్తను తొలగించేందుకు ప్రయివేటు కంపెనీలకు అప్పజెప్పుతున్నారని, దీని కారణంగా పేదలపై భారం పడుతోందన్నారు. దీనికి వ్యతిరేకంగా అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమాలు చేస్తామన్నారు.

ప్రపంచ బ్యాంకు నుండి అప్పులు పొందడం కోసం వారి ఒత్తిడి మేరకు ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నారని తెలిపారు. పంచాయతీ పాలకులు అరకొరగా సిమెంటు రోడ్లపై చెత్తను ఊడ్పించేసి అభివృద్ధి పనులకు వెచ్చించాల్సిన నిధులను తాము ఊడ్చుకుంటుంటారు. పంచాయతీ పరిధిలో మంజూరైన నిధులతో చేబట్టిన అభివృద్ధి పనులకన్నా ఆ నిధులను పాలకుల సొంత అభివృద్ధికే ఎక్కువ వెచ్చించుకున్నట్లు పంచాయతీలోని గ్రామాలను పరిశీలిస్తే ఎవ్వరికైనా అనుమానాలు రాక మానవు. ఇందుకు అధికారులు కూడా పూర్తి స్థాయిలో సహకరించినట్లు ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పంచాయతీ పరిధిలో అభివృద్ధి అంటే గ్రామాల ప్రజలకు నీటి సరఫరాలో లోటు చేయకుండా చర్యలు చేబట్టడం, ప్రతి గ్రామంలోనూ రాత్రివేళల్లో విద్యుత్ స్తంభాలకు బల్బులు వుండే విధంగా చూసుకోవడం. అన్ని చోట్లా ప్రజలు వీటినే ఆశిస్తారు. పంచాయతీ అభివృద్ధికి అవసరమైన నిధులు పెద్ద ఎత్తున మంజూరైనప్పటికి ఎవ్వరు కూడా పాలకుల్నిగానీ, అధికారుల్ని గాని ప్రశ్నించరు. గ్రామంలోని చేతి పంపులో నీళ్ళు రావడం లేదని మండల పరిషత్ కార్యాలయంలోని అధికారుల దృష్టికి తీసుకెళ్తే పైపులు తక్కువ పడ్డాయని పైపులు వేయడానికి బిల్లులు మంజూరు కావాలంటే సుమారు రెండు మాసాలు పడుతుండటంతో మేమేం చేయలేమని అధికారులు మాట దాట వేస్తున్నారు. ముఖ్యంగా పంచాయతీలో నిధులున్నప్పటికి వాటి వినియోగం కోసం మంజూరు చేయాలంటే జిల్లా కలెక్టర్ అనుమతి అవసరమని అధికారులు తెలిపారు. కలెక్టర్ గ్రామాలకు అవసరమైన నీటి సరఫరా విషయంలో నిధులను మంజూరు చేసే విషయంలో జాప్యం చేయకుండా వెటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం కానరాని వర్షాల కారణంగా ప్రతి గ్రామంలోని చేతిపంపులు, బోర్లలోని నీళ్ళు అడుగంటి ప్రజలు నీళ్ళ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చాలా బోర్లల్లో నీళ్ళు కొంచెం అడుగంటిన విషయం వాస్తవమైనా కూడా ఆ నీళ్ళు అందడానికి అవసరమైన పైపులు బోర్లల్లో కనిపించడం లేదు.

# కాఫీడేకు భారీ ఊరట

## – భారీగా పుంజుకున్న కాఫీ డే షేర్లు

ముంబయి, ఆగస్టు19(ఆంఎన్ఎ) : కెఫే కాఫీడే వ్యవస్థాపకుడు వీజీ సిద్దార్థ ఆత్మహత్య అనంతరం భారీగా నష్టపోయిన కాఫీ డే షేర్లు సోమవారం భారీగా పుంజుకున్నాయి.

ఒకవైపు రుణ భారాన్ని తగ్గించుకోనే చర్యలు, మరోపక్క పానీయాల గ్లోబల్ కంపెనీ కోకకోలా వాటాను కొనుగోలు చేయవచ్చన్న అంచనాల నేపథ్యంలో కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ కౌంటర్లో జోష్ నెలకొంది.

ఇన్వెస్టర్ల కొనుగోళ్లతో 5శాతానికిపైగా లాభపడి రూ. 65.80 వద్ద అప్పర్ సర్క్యూట్ అయింది. సిద్దార్థ అదృశ్యం, మరణానంతరం షేరు ధర మూడువారాల్లో జులై 26 నుంచి 68శాతం పతనమైంది.

పానీ యాల రిటైల్ స్టోర్ల కంపెనీ కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ రూ. 2,400 కోట్ల రుణాలను తిరిగి చెల్లించనున్నట్లు తాజాగా వెల్లడిం చింది.

దీంతో గ్రూప్ రుణ భారం ఆమేర తగ్గనుందని వివరించింది.

జులై చివరికల్లా గ్రూప్ రుణభారం రూ.4970 కోట్లుగా నమోదైనట్లు తెలియజేసింది.

దీనిలో కాఫీడే రుణభారాన్ని రూ.3472 కోట్లుగా పేర్కొంది. ప్రధానంగా బెంగళూరులోని గ్లోబల్ విలేజ్ పార్క్‌ను పీఈదిగ్గజం బ్లాక్‌స్టోన్‌కు విక్రయించడం ద్వారా ఈ రుణభారాన్ని తగ్గించుకోనున్నట్టు వెల్లడించిన సంగతి తెలిసిందే. మరోపక్క కంపెనీలో వాటాను విక్రయించేందుకు గ్లోబల్ దిగ్గజం కోక కోలాతో కాఫీ డేలో తిరిగి చర్చలు ప్రారంభించినట్లు మీడియాలు రిపోర్టుల ద్వారా తెలుస్తోంది.

అయితే ఈ అంశంపై రెండు కంపెనీలూ అధికారికంగా స్పందించాల్సి వుంది.

# తరుణ్ తేజ్‌పాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురు

- అత్యాచార కేసును కొట్టివేసేందుకు సుప్రీం నిరాకరణ
- ఆర్నెళ్లలో కేసు విచారణను పూర్తిచేయాలి
- గోవా న్యాయస్థానాన్ని ఆదేశించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, ఆగస్టు19(ఆర్ఎన్ఎ) : తెహల్కా మాజీ ఎడిటర్ తరుణ్‌తేజ్‌పాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తనపై నమోదైన లైంగిక వేధింపుల కేసును కొట్టివేయాలంటూ ఆయన పెట్టుకున్న పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. అత్యాచార ఆరోపణలు చాలా తీవ్రమైనవని, వాటిపై విచారణ కొనసాగాల్సిందేనని సోమవారం విచారించిన జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎంఆర్ షాలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. లైంగిక దాడి చాలా తీవ్రమైన నేరమని, నైతికంగా చాలా అసహ్యకరమైన పని అని, ఈ కేసులో ఆరేళ్ల క్రితమే అభియోగాలు నమోదైనందున విచారణ ఇంకా ఆలస్యం చేయడం సరికాదని, ఆరునెలల్లోగా కేసు విచారణ పూర్తి చేయండని జస్టిస్ అరుణ్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం గోవా న్యాయస్థానానికి సూచించింది. తరుణ్ తేజ్‌పాల్ తనపై లైంగిక దాడికి పాల్పడ్డారంటూ తెహల్కాలో పనిచేసే ఓ మహిళా ఉద్యోగి 2013లో చేసిన ఆరోపణలు అప్పట్లో సంచలనానికి దారితీశాయి. ఆ ఏడాది గోవాలోని బాంబోలిమ్ ప్రాంతంలో గల ఓ ఫైవ్‌స్టార్ హోటల్లో తెహల్కా థింక్ ఫెస్టివల్ జరిగింది. ఆ కార్యక్రమానికి వచ్చిన తనను తరుణ్ తేజపాల్ లిఫ్ట్‌లో అత్యాచారం చేశాడని సదరు మహిళ కేసు పెట్టారు. అయితే ఈ ఆరోపణలను తోసిపుచ్చిన తేజ్‌పాల్ ముందస్తు బెయిల్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఇందుకు న్యాయస్థానం తిరస్కరించడంతో 2013 నవంబరు 30న అతడిని పోలీసులు అరెస్టు చేశారు. అయితే 2014 మే నుంచి తేజ్‌పాల్ బెయిల్‌పై బయటే ఉన్నారు.

# సహజసిద్ధం..మన బంధం



థింఫూ, ఆగస్టు 19: భారత్-భూటాన్ మధ్య ఉన్నంత సాన్నిహిత్యం, పరస్పర అవగాహన ప్రపంచంలోని ఏ రెండు దేశాల మధ్య లేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ రెండు దేశాల మధ్య ఉన్నది సహజసిద్ధమైన భాగస్వామ్యమని, తద్వారా ఉభయ దేశాల ప్రజలు ఎంతో ప్రయోజనం పొందే అవకాశం ఉందని తెలిపారు. భూటాన్‌లోని ప్రతిష్టాత్మక రాయల్ యూనివర్సిటీ విద్యార్థులను ఉద్దేశించి ఆదివారం ఇక్కడ మాట్లాడిన మోదీ రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలను ప్రధానంగా ప్రస్తావించారు. భౌగోళికంగానే కాకుండా, చారిత్రకంగా, సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా కూడా ఈ దేశాల మధ్య ఉన్న సంబంధం ఎంతో విశిష్టమైనదని అన్నారు. కేవలం ప్రభుత్వాల మధ్యే కాకుండా, ప్రజల మధ్య కూడా విడదీయలేనంత బలమైన బంధం ఉందని మోదీ తెలిపారు. సిద్ధార్థుడు గౌతమ బుద్ధుడిగా మారిన ప్రాంతం భారత్ కావడం తమ అదృష్టమని, ఇక్కడ నుంచే ఆయన ఆధ్యాత్మిక సందేశం విశ్వవ్యాప్తమైనదని మోదీ అన్నారు. తరతరాలుగా సాధువులు, ఆధ్యాత్మిక నాయకులు, మేధావులు ఈ జ్ఞానజ్యోతిని వెలిగిస్తూనే వస్తున్నారని మోదీ పేర్కొన్నారు. వీరి కారణంగానే భారత్-?భటాన్ మధ్య ప్రత్యేకమైన సంబంధాలు బలోపేతమయ్యాయని అన్నారు. అలాగే, రెండు దేశాల మధ్య పెనవేసుకున్న విలువలు అనేక అంతర్జాతీయ అంశాలపై ఒకేరకమైన ఆలోచనలకు దోహదం చేస్తున్నాయని ఆయన అన్నారు. ఈ రకమైన పరస్పర అవగాహన, లోతైన సంబంధాలు ప్రపంచంలో ఏ రెండు దేశాల మధ్య చూడలేదని, భూటాన్ రాజు లోటే సమక్షంలో మోదీ పేర్కొన్నారు. భూటాన్‌లో పర్యటించిన ఎవరైనా కూడా ఆ దేశ ప్రకృతి సౌందర్యానికి ఎంతగా మంత్రముగ్ధులవుతారో ఆ దేశ ప్రజల ఆత్మీయత, అనురాగం, ఆప్యాయతలకు అంతగానే ప్రభావితులవుతారని మోదీ అన్నారు. ప్రస్తుత భూటాన్ నాయకత్వం ఎంతో పరిణితి సాధించిందని, దీనివల్ల ఈ దేశ ప్రజలు ఎంతగానో పురోగతిని సాధించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఎప్పటికప్పుడు ఆధ్యాత్మిక శక్తితో, యువోత్సాహంతోనే నేపాల్ ముందుకు సాగుతూ ఉందని అన్నారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు కూడా బలోపేతం కావడానికి ఈ అంశాలే కారణమని ఆయన అన్నారు. ముఖ్యంగా భూటాన్ యువతను ఉద్దేశించి మాట్లాడిన మోదీ 'మీరే దేశ భావి నాయకులు, వ్యాపారవేత్తలు, క్రీడాకారులు, కళాకారులు, శాస్త్రవేత్తలు కూడా' అని అన్నారు. అద్భుతమైన విజయాలను సాధించగలిగే శక్తి భూటాన్ యువతకు ఉందని, మీరే ఈ దేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లగలుగుతారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యువతకు అన్ని దేశాలు ఆహ్వానం పలుకుతున్నాయని, నేటి యువతకు ఉన్నన్ని అవకాశాలు గతంలో ఎప్పుడూ లేవని మోదీ తెలిపారు. 130 కోట్ల మంది భారత ప్రజలు భూటాన్ అభివృద్ధి, ఆనందాన్ని కోరుకుంటారని మోదీ తెలిపారు. భారతదేశం కూడా అనేక రంగాల్లో చారిత్రక పరివర్తనను సంతరించుకుంటోందని వెల్లడించిన మోదీ అన్ని రంగాల్లోనూ భూటాన్‌తో కలసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు.

# వైభవంగా మహారథోత్సవం



మంత్రాలయం, ఆగస్టు19 : మంత్రాలయంలో ఆదివారం శ్రీరాఘవేంద్రస్వామి మహారథోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీరాఘవేంద్రస్వామి 348వ సప్త ఆరాధన మహోత్సవాల సందర్భంగా 5వ రోజైన ఆదివారం ఉత్తరారాధన వేడుకలు పురస్కరించుకుని తొలుత స్వామి మూల బృందావనానికి విశేష అభిషేకాలు నిర్వహించారు. అలాగే శ్రీప్రహ్లాదరాయులు ఉత్సవమూర్తిని వజ్రవైడూర్యాలతో పొదిగిన ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చి శ్రీమఠం నుంచి వేద పాఠశాల వరకూ మళ్లీ అక్కడి నుంచి శ్రీమఠం వరకూ ఊరేగించారు. అనంతరం పీఠాధిపతి శ్రీసుభుదేంద్రతీర్థులు ప్రత్యేక పూజలు చేశారు. ఇక మహారథోత్సవం సందర్భంగా శ్రీమఠంలో వసంతోత్సవం పురస్కరించుకుని రంగులు జల్లుకుని, శ్రీప్రహ్లాదరాయలును మహారథంలో కొలువుదీర్చి ప్రత్యేక హారతి ఇచ్చారు.అనంతరం శ్రీమఠం దగ్గర నుంచి రాఘవేంద్ర కూడలి వరకూ అశేష భక్తజనం హర్షధ్వనులు, పండితుల వేదమంత్రాలు, భక్తుల కోలాటాలు, నృత్యాలు, విన్యాసాలు, సన్నాయి మేళతాళాల మధ్య పురవీధుల్లో ఊరేగించారు. మహారథోత్సవం తిలకించేందుకు వచ్చిన భక్తులతో మంత్రాలయం జనసంద్రంగా మారింది.

# ముస్లిం మహిళలకు మేలే




న్యూఢిల్లీ, ఆగస్టు 19: దేశ విభజనకు దారి తీసిన బుజ్జగింపు రాజకీయాలు ట్రిబుల్ తలాఖ్ వంటి దురాచారం ఇప్పటి వరకూ కొనసాగడానికి కారణమైందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఆదివారం ఇక్కడ 'ట్రిపుల్ తలాఖ్ రద్దు.. చారిత్రక తప్పిదాన్ని సరిదిద్దడం' అన్న అంశంపై జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన ట్రిబుల్ తలాఖ్‌ను నేరపూరిత చర్యగా ప్రభుత్వం ప్రకటించడాన్ని గట్టిగా సమర్థించుకున్నారు. ట్రిబుల్ తలాఖ్ నిషేధం వల్ల లింగవరమైన సమానత్వం సాధ్యమైందని పేర్కొన్న ఆయన అయితే కొందరు బీజేపీని ముస్లిం వ్యతిరేకమంటూ విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం ముస్లిం మహిళలకు రక్షణ కల్పించాలన్న ఉద్దేశ్యంతోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన ఉద్ఘాటించారు. ఈ దురాచారం వల్ల కోట్లాది మంది మహిళలు హక్కులు కోల్పోయి నరక యాతన అనుభవించారని అమిత్ షా అన్నారు. కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్వరంతో ధ్వజమెత్తిన అమిత్ షా ఇప్పటికీ ట్రిబుల్ తలాఖ్ చట్టాన్ని నిస్సిగ్గుగా వ్యతిరేకిస్తూనే ఉందని వ్యాఖ్యానించారు. షాబానో కేసులో సుప్రీం కోర్టు తీర్పును ఉల్లంఘిస్తూ అప్పటి రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఓ చట్టాన్ని తీసుకుని వచ్చిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారత పార్లమెంటు చరిత్రలో అదో బ్లాక్-డేగా నిలిచి పోయిందన్నారు. ట్రిబుల్ తలాఖను వ్యతిరేకిస్తున్న లేదా సమర్థిస్తున్న వ్యక్తులకు ఇదో దురాచారం అన్న విషయం స్పష్టంగా తెలుసునన్నారు. ఎలాంటి దుష్ట సంప్రదాయాన్ని అయినా తొలగిస్తూ తీసుకున్న నిర్ణయాలను బలపరచాల్సిన అవసరం ఉందని అమిత్ షా తెలిపారు. ట్రిబుల్ తలాఖ్ చట్టాన్ని ఇప్పటికీ కొందరు వ్యతిరేకించడానికి కారణం బుజ్జగింపు రాజకీయాలేనని స్పష్టం చేశారు. కొన్ని పార్టీలకు ఓటు బ్యాంకు రాజకీయాల ప్రాతిపదికగా అధికారంలోకి రావడం ఆనవాయితీగా మారిందని, దీని కారణంగానే ఇలాంటి దురాచారాలు కొనసాగుతున్నాయని తెలిపారు. దేశాభివృద్ధి, సామాజిక సమన్వయ సాధనలో బుజ్జగింపు రాజకీయాలు ప్రతిబంధకాలేనని అమిత్ షా తెలిపారు. సామాజిక సమన్నుతే లక్ష్యమైనప్పుడు అందు కోసం గట్టిగా కృషి చేయాలని, ప్రణాళికాయుతంగా ముందుకు సాగాలని అమిత్ షా తెలిపారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా రావడం అన్నది బుజ్జగింపు రాజకీయాల శకం అంతానికి నాంది పలికిందని, 2019లోనూ ప్రజలు ఆయనకు ఇచ్చిన తీర్పు దీనికి చరమగీతం పాడిందని అమిత్ షా పేర్కొన్నారు.

# రాష్ట్రంలో వ్యవస్థలు దివాళా



హైదరాబాద్, ఆగస్టు 19: తెలంగాణ ప్రభుత్వం స్కాంలకు కేంద్రంగా మారిందని, అవినీతి పెచ్చుమీరిందని, ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ ధ్వజమెత్తారు. ఆదివారం ఇక్కడ ఎగ్జిబిషన్ మైదానంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి కుటుంబ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పిస్తామని, ఈ దిశగా బీజేపీ శాయుశక్తులా ప్రజలతో మమేకమై పోరాడుతుందని ఆయన ప్రకటించారు. అమరవీరుల త్యాగఫలితంగా అవతరించిన తెలంగాణలో ఈ రోజు పరిపాలన లేదన్నారు. కేసీఆర్ వ్యవహారశైలి వల్ల ఐదేళ్లలో కొత్తగా రూ. 1.20లక్షల కోట్ల అప్పు వచ్చిందన్నారు. ధనిక రాష్ట్రమని ప్రచారం చేశారని, ఆరోగ్యశ్రీ కింద నిధుల విడుదల నిలుపుదల చేయడం వల్ల ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. పాలమూరు ఎత్తిపోతల స్కీం పట్ల శీతకన్ను వేశారన్నారు. ప్రాణ్హువృద్ధిని పట్టించుకోని కేసీఆర్ రాయలసీమ రతనాల సీమ చేస్తానని చెప్పడం విడ్డూరమన్నారు. కాంగ్రెస్ పార్టీ తల్లీ కొడుకుల పార్టీ అని, టీఆర్ఎస్ ఒక తండ్రీ కొడుకుల పార్టీ అన్నారు. బీజేపీ భరతమాత ముద్దుబిడ్డల పార్టీ అన్నారు. రాష్ట్రంలో వేలాది గ్రామాలకు తాగునీరు లేదని, కాని ఇష్టం వచ్చినట్లు బార్ షాపులకు లైసెన్సులను మంజూరు చేస్తున్నారన్నారు. మజ్లిస్ ఆగడాలపై రాజీలేని పోరాటం చేస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా చతికిలపడిందన్నారు. టీడీపీకి చెందిననేతలు బీజేపీలో చేరడాన్ని ఆయన స్వాగతించారు.

రాజ్యసభ ఎంపీ, బీజేపీలో చేరిన గరికపాటి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ, తనకు ఏపీ మాజీ సీఎం చంద్రబాబుకు మధ్య ఎటువంటి అభిప్రాయభేదాలు లేవన్నారు. కాని తెలంగాణలో మారిన రాజకీయసమీకరణల్లో టీడీపీ నిర్వీర్యమైందన్నారు. టీఆర్ఎస్ నియంతృత్వ పాలనను నిర్మూలించేందుకు బీజేపీలో చేరినట్లు చెప్పారు. తనకు ఎటువంటి పదవులు అక్కర్లేదని, ప్రజల పక్షాన తాను పోరాడుతానన్నారు. బీజేపీకి సైనికుడిలా పనిచేస్తానన్నారు. టీడీపీలో తాను 36 ఏళ్ల క్రితం చేరానన్నారు. తనను తెలంగాణ టీడీపీ నేతలు అవమానించారన్నారు. అందుకే బాధపడి, మానసికంగారోదించి ఆ పార్టీకి గుడ్‌బై చెప్పినట్లు చెప్పారు. టీడీపీలో అనేక మంది అద్భుతమైన నేతలు ఉన్నారని, వారికి బీజేపీలో సరైన స్థానంకల్పించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా భావోద్వేగానికి గురై ఆయన కంటి తడిపెట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు బాగుండాలని తాను కోరుకుంటానని, కాని తెలంగాణలో మాత్రం తాను బీజేపీకి కట్టుబడి ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి జీ కిషన్ రెడ్డి, రాజ్యసభ ఎంపీలు సుజనా చౌదరి, సీఎం రమేష్‌తో పాటు పెద్దసంఖ్యలో బీజేపీ నేతలు పాల్గొన్నారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు.

సమావేశం జరుగుతున్నంత సేపు భారత్‌మాతాకీ జై అనేనినాదాలు మిన్నంటాయి. ఈ కార్యక్రమంలో బీజేపీకి చెందిన కళాకారుల బృందం సాంస్కృతిక విన్యాసాలు అలరించాయి.

## మాజీ ఎంపి వండవ దొర మృతి

శ్రీకాకుళం,ఆగస్ట్19 (ఆర్ఎన్ఎ): పార్వతీపురం మాజీ ఎంపీ విశ్వాసరాయి నరసింహారావు దొర(వండవ దొర) (95) కన్నుమూశారు. స్వగ్రామం వీరాఘట్టం మండలం వండవలో తుదిశ్వాస విడిచారు. దొర.. ఒకసారి పార్వతీపురం ఎంపీగాను, మూడు సార్లు కొత్తూరు శాసనసభ్యుడిగాను పనిచేశారు. నరసింహారావు దొర కుమార్తె కళావతి ప్రస్తుతం పాలకొండ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.

## విద్యుదాఘాతానికి మహిళారైతు మృతి

శ్రీకాకుళం,ఆగస్ట్19 (ఆంఎన్ఎ): పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా విద్యుదఘాతానికి గురై ఓ మహిళారైతు మృతిచెందిన ఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గార మండలంలోని కొర్లాం గ్రామానికి చెందిన కొర్లాపు అప్పన్నమ్మ(40) అనే మహిళ సోమవారం పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా పైనుంచి వెళ్తున్న విద్యుత్ తీగ ప్రమాదవశాత్తు తెగి ఆమె మీద పడింది. దీంతో అప్పన్నమ్మ విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుకు మరోగౌరవం..

**- 'న్యూయార్క్ టైమ్ స్క్వేర్' లో నిర్మాణ వీడియో ప్రదర్శన!**

**- ట్విట్టర్ లో వీడియోను పోస్ట్ చేసిన టీఆర్ఎస్ పార్టీ**

హైదరాబాద్, ఆగస్టు19 (ఆర్ఎన్ఎ) : తెలంగాణలోని 70శాతం జిల్లాలకు సాగు, తాగునీరు అందించే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ పథకం ద్వారా తెలంగాణ నీటి అవసరాలను తీర్చేందుకు 150టీఎంసీల వరకూ నీటిని ఎత్తిపోయవచ్చు. ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, ఏపీ సీఎం జగన్ హాజరయ్యారు. తాజాగా కాళేశ్వరం ప్రాజెక్టుకు మరో గౌరవం దక్కింది. ఈ ప్రాజెక్టు పనులకు సంబంధించిన వీడియోను అమెరికాలోని న్యూయార్క్ టైమ్ స్క్వేర్‌లో ప్రదర్శించారు. ఈ ప్రఖ్యాత కూడలిలోని ఓ స్క్రీన్ పై కాళేశ్వరం ప్రాజెక్టు పనులు జరుగుతున్న తీరు, ఇతర ముఖ్యాంశాలను చూపారు. ఈ వీడియోను టీఆంఎస్ పార్టీ ట్విట్టర్ లో పోస్ట్ చేసింది. రూ. 80,499 కోట్ల అంచనా వ్యయంతో తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టింది. 2016లో ఈ పనులు ప్రారంభమయ్యాయి. మూడేళ్ల స్వల్ప వ్యవధిలోనే ప్రాజెక్టులోని ప్రధాన భాగమైన బ్యారేజీలు, పంపుహౌస్‌ల నిర్మాణం పూర్తికాగా, ఇప్పుడు రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతోంది. ఈ ప్రాజెక్టులో మొత్తం 141 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో 3 బ్యారేజీలు, 19 రిజర్వాయర్లు, 20 లిఫ్టులను నిర్మిస్తున్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పనులు ఇప్పటికే పూర్తవగా, మేడిగడ్డ పంప్‌హౌజ్‌లో 11 మోటార్లకు గానూ 8 మోటార్లు సిద్ధమయ్యాయి.

# గ్రీన్ ఛాలెంజ్.. మొక్కలు నాటిన జీఎంఆర్ ఛైర్మన్



హైదరాబాద్, ఆగస్టు 19: టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభమైన గ్రీన్ ఛాలెంజ్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ఆదివారం సంతోష్ మొక్కను నాటి సెల్ఫీ దిగి దానిని ట్విటర్లో పెట్టడంతో పాటు మొక్కలు నాటాలంటూ ఎంపీలు విజయ సాయిరెడ్డి, మిథున్‌రెడ్డి, జీఎంఆర్ గ్రూపు సంస్థ ఛైర్మన్ గ్రంథి మల్లికార్జున రావు, నటుడు అఖిల్ అక్కినేనిలకు గ్రీన్ ఛాలెంజ్ సవాల్ చేసిన విషయం తెలిసిందే. సంతోష్ ఇచ్చిన ఛాలెంజ్‌ను తాజాగా జీఎంఆర్ అధినేత స్వీకరించారు. ఇవాళ తన నివాసంలో మొక్కను నాటారు. జీఎంఆర్ సంస్థ తమ ప్రతీ ప్రాజెక్టులోనూ పచ్చదనం పెంపు కోసం ఇస్తున్న ప్రాధాన్యతను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు. తెలంగాణకు హరితహారం తనకు ఇష్టమైన కార్యక్రమం అని, ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మల్లికార్జున రావు ఆకాంక్షించారు.

# జమ్మూకశ్మీర్‌లో నేటి నుంచి స్కూళ్లు ప్రారంభం



హైదరాబాద్, ఆగస్టు 19: జమ్మూకశ్మీర్‌లో నేటి నుంచి స్కూళ్లు, ప్రభుత్వ ఆఫీసులు తెరుచుకోనున్నాయి. గత రెండు వారాల నుంచి కశ్మీర్‌లో ప్రతిష్టంభన నెలకొన్న విషయం తెలిసిందే.

ఆర్టికల్ 370 రద్దుతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కశ్మీర్‌లో విధించిన ఆంక్షలను దశలవారీగా ఎత్తేస్తున్నారు

. కశ్మీర్ వ్యాలీలో కూడా పాఠశాలలు, కాలేజీలు, ప్రభుత్వ ఆఫీసులను ఇవాల్టి నుంచి ప్రారంభించనున్నారు.

శ్రీనగర్ లో 190 స్కూళ్లను ఇవాళ తెరవనున్నట్లు అధికారులు ప్రకటించారు.

మిగతా ప్రాంతాల్లోని ప్రాథమిక పాఠశాలలను దశలవారీగా తెరవనున్నారు.

శ్రీనగర్‌లోని పలు ప్రాంతాల్లో అధికారులు ఆదివారం మళ్లీ ఆంక్షలు విధించారు.

శనివారం జరిగిన హింసాత్మక ఘటనలు, హజ్ యాత్రికులు ఆదివారం శ్రీనగర్‌కు చేరుకున్న నేపథ్యంలో అధికారులు ఈ ఆంక్షలను విధించారు. శ్రీనగర్‌లోని డజనుకు పైగా ప్రాంతాల్లో నిరసనకారులు శనివారం ఆందోళనలు చేపట్టారని, ఈ ఘటనల్లో పలువురికి గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. ఆదివారం ఉదయం శ్రీనగర్ విమానాశ్రయానికి 300 మందికిపైగా హజ్ యాత్రికులు చేరుకున్నారని, వాళ్ళను గమ్యస్థానాలకు చేరవేసే క్రమంలో కొన్ని ప్రాంతాల్లో ఆంక్షలు విధించినట్టు తెలిపారు.

కశ్మీర్ లోయలో ఆదివారం కూడా ఆంక్షలు కొనసాగాయని అధికారులు పేర్కొన్నారు. మరోవైపు, జమ్ములోని ఐదు జిల్లాల్లో 2జీ మొబైల్ ఇంటర్నెట్ సేవల్ని అధికారులు నిలిపివేశారు. సోషల్‌మీడియాలో తప్పుడు సందేశాలు, వీడియోలతో దుష్ప్రచారం జరుగుతుందన్న సమాచారంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. తప్పుడు ప్రచారం నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# వైద్యవిద్య ప్రవేశాలకు పచ్చజెండా

**- కౌన్సిలింగ్ ప్రక్రియలో జోక్యం చేసుకోబోం**

**- రిజర్వేషన్ కోటాసీట్ల భర్తీపై దాఖలైను పిటీషన్‌ను కొట్టేసిన హైకోర్టు**

**- రెండో విడత కౌన్సిలింగ్ ప్రక్రియకు మార్గం సుగమం**

హైదరాబాద్, ఆగస్టు19(ఆర్ఎన్ఎ) : తెలంగాణలో వైద్యవిద్య ప్రవేశాల ప్రక్రియకు హైకోర్టు పచ్చజెండా ఊపింది. ఎంబీబీఎస్, బీడీఎస్ కౌన్సెలింగ్‌కు సంబంధించి రిజర్వేషన్ కోటా సీట్ల భర్తీపై దాఖలైన పిటిషన్‌లను కొట్టివేసింది. సోమవారం కాళోజీ విశ్వవిద్యాలయం వాదనలు విన్న న్యాయస్థానం.. తాము కౌన్సిలింగ్ ప్రక్రియలో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. సెప్టెంబర్ 1నుంచి తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ దశలో జోక్యం చేసుకోవడం సరికాదని హైకోర్టు అభిప్రాయపడింది. దీంతో రెండో విడత ప్రక్రియకు మార్గం సుగమమైంది. రాష్ట్ర వ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల కేటాయింపు ప్రక్రియలో ఇటీవల వివాదం ఏర్పడింది. ఇప్పటికే మొదటి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తవ్వగా.. రెండో విడత ప్రక్రియపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కొంతమంది విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. సీట్ల కేటాయింపులో తొలుత రిజర్వేషన్ కోటా సీట్లను భర్తీ చేసిన తర్వాత ఓపెన్ కేటగిరీ సీట్లను భర్తీ చేస్తున్నారని, దీనివల్ల విద్యార్థులకు అన్యాయం జరగుతోందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ముందుగా ఓపెన్ కేటగిరీ సీట్లను భర్తీ చేసిన తర్వాతే రిజర్వేషన్ సీట్లను భర్తీ చేయాలని కోరారు. నియామక ప్రక్రియను నిర్వహిస్తున్న కాళోజీ విశ్వవిద్యాలయం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని పిటిషన్‌లో తెలిపారు. దీనిపై గతంలో విచారణ చేపట్టిన న్యాయస్థానం రెండో విడత కౌన్సిలింగ్‌పై స్టే విధించింది. తాజాగా ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం తుదితీర్పు వెల్లడించింది. కాళోజీ విశ్వవిద్యాలయం వాదనలు విన్న న్యాయస్థానం.. తాము కౌన్సిలింగ్ ప్రక్రియలో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. సెప్టెంబర్ 1 నుంచి తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ దశలో జోక్యం చేసుకోవడం సరికాదని అభిప్రాయపడింది. దీంతో రెండో విడత ప్రక్రియకు మార్గం సుగమమైంది. త్వరలోనే కాళోజీ వర్సిటీ అధికారులు కౌన్సిలింగ్‌కు సంబంధించిన రీషెడ్యూల్‌ను విడుదల చేయనున్నారు.

# ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి మృతి

సిద్దిపేట,ఆగస్ట్19(ఆర్ఎన్ఎ): కుటుంబ కలహాల నేపథ్యంలో వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య కాపురానికి రావడం లేదంటూ రెండు రోజుల క్రితం సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కడవేర్గు గ్రామానికి చెందిన కొమ్ముల యాదగిరి (34) వాటర్ ట్యాంక్ పై నుంచి దూకి ఆత్మహత్యా యత్నం చేశాడు. అతడిని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. అయితే గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు.

# జైట్లీ ఆర్థిక విధానాలను తప్పుపట్టిన సుబ్రమణ్యస్వామి

హైదరాబాద్, ఆగస్టు 19: మాజీ కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ రూపొందించిన తప్పుడు ఆర్థిక విధానాల వల్లే దేశ ఆర్థిక వ్యవస్థ బలహీనంగా మారిందని బీజేపీ ఎంపీ సుబ్రమణ్యస్వామి తెలిపారు.

ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రంజన్‌ను కూడా సుబ్రమణ్యస్వామి తప్పుపట్టారు. రఘురాం రంజన్ వడ్డీ రేట్లను పెంచడాన్ని రాజ్యసభ ఎంపీ ఖండించారు. పుణెలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అధిక స్థాయిలో పన్నులు వసూలు చేయడాన్ని సుబ్రమణ్యస్వామి తప్పుపట్టారు. జైట్లీ సమయంలో ఆ విధానాలను రూపొందించారన్నారు.

# దేశమంతా ఒకే విద్యుత్ విధానం



హైదరాబాద్, ఆగస్టు 19: దేశవ్యాప్తంగా ఒకే విధమైన విద్యుత్ విధానం ఉండాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అభిప్రాయపడ్డారు. దేశంలో ప్రస్తుతం ఉన్న స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో సగం కూడా ఉపయోగించుకోవడం లేదన్నారు. అయినప్పటికీ ఇంకా దేశంలో చాలా ప్రాంతాలు చీకట్లో మగ్గుతున్నాయని, మరికొన్ని చోట్ల విద్యుత్ కోతలు ఉంటున్నాయని అన్నారు. ఈ పరిస్థితిని అధిగమించాలంటే దేశవ్యాప్తంగా ఒకే రకమైన విద్యుత్ విధానం అవసరమన్నారు. రాష్ట్రంలో మూడు రోజుల పాటు పర్యటించి విద్యుత్ కేంద్రాలు, కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించి వచ్చిన పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ సీఎండీ రాజీవ్ శర్మ ఆదివారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దేశ, రాష్ట్ర విద్యుత్ పరిస్థితులపై చర్చ జరిగింది. 'తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు తీవ్రమైన విద్యుత్ సంక్షోభం నెలకొని ఉంది. రాష్ట్ర ప్రగతికి ఆనాడు విద్యుత్ సమస్యే తీవ్ర అవరోధంగా నిలిచింది. విద్యుత్ సమస్యను పరిష్కరించనిదే పురోగతి సాధ్యం కాదని భావించాం. విద్యుత్ రంగాన్ని తీర్చిదిద్దడానికి సమగ్ర వ్యూహం అనుసరించాం. ఆరు నెలల్లోనే విద్యుత్ కోతలను ఎత్తివేశాం. ప్రస్తుతం అన్ని రంగాలకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయగలుగుతున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను ఉచితంగా అందిస్తున్నాం. ఫలితంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయి. రాష్ట్రంలో పరిశ్రమలు మూడు షిప్టులు పని చేస్తున్నాయి. దీనివల్ల ఉపాధి, రాష్ట్ర ఆదాయం పెరిగింది. లో ఓల్టేజి తలెత్తకుండాఉండేందుకు ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోకుండా ఉండేందుకు పంపిణీ, సరఫరా వ్యవస్థలను మెరుగుపరిచాం. ప్రస్తుతం 20 వేల మెగావాట్ల విద్యుత్‌ను వాడుకోవడానికి అనుగుణంగా వ్యవస్థను సిద్ధం చేశాం' అని సీఎం కేసీఆర్ వివరించారు.పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ తమకు ఎంతో సహకారం అందించిందని సీఎం కేసీఆర్ అన్నారు. విద్యుత్ కేంద్రాల నిర్మాణం, ఇతర విద్యుత్ సంబంధ వ్యవస్థలను తీర్చిదిద్దడానికి కార్పొరేషన్ అందించిన ఆర్థిక సహకారం ఎంతో దోహదపడిందని సీఎం అన్నారు. విద్యుత్ ప్రాజెక్టులతో పాటు రాష్ట్రంలోది నీటిపారుదల ప్రాజెక్టులకు కూడా ఆర్థిక సహకారం అందించడం పట్ల రాజీవ్ శర్మకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. విద్యుత్ సంక్షోభాన్ని చాలా తక్కువ వ్యవధిలో పరిష్కరించుకుని, మిగులు విద్యుత్ రాష్ట్రం దిశగా తెలంగాణ అడుగులు వేయడానికి కార్పొరేషన్ అందించిన సహకారం ఎంతో ఉందన్నారు.

ఈ సందర్భంగా పిఎఫ్‌సి సీఎండి రాజీవ్ శర్మ మాట్లాడుతూ, తెలంగాణలో దార్శనిక సీఎం కేసీఆర్ మార్గదర్శకంలో రికార్డు సమయంలో అటు విద్యుత్ కేంద్రాలు, ఇటు నీటిదారుదల ప్రాజెక్టులు పూర్తి చేశారని ప్రశంసించారు. నీటిపారుదల ప్రాజెక్టులు ఇంత త్వరగా పూర్తి కావడం తానెక్కడా చూడలేదన్నారు. ప్రాజెక్టులకు అనుమతులు పొందడం, నిధులు సమీకరించుకోవడం, భూ సేకరణ, ఇతర రాష్ట్రాలతో ఒప్పందాలు చేసుకోవడం వంటి వాటితో ముడిపడి ఉండటంతో ప్రాజెక్టల నిర్మాణం సాధారణంగా ఆలస్యం అవుతుందన్నారు. అయితే తెలంగాణలో మాత్రం శరవేగంగా ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతుందన్నారు. తాము విద్యుత్ కేంద్రాలు, ప్రాజెక్టులకు అందించిన ఆర్థిక సహకారాన్ని నూటికి నూరు పాళ్లు సద్వినియోగం చేసుకుందని రాజీవ్ శర్మ అభినించారు. తెలంగాణ అభివృద్ధిలో తాము భాగస్వామ్యం కావడం తమకెంతవ గర్వంగా ఉందన్నారు. 'మూడున్నరేళ్ల కిందట హైదరాబాద్ వచ్చినప్పుడు సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు గురించి వివరించారు. ఇది సాధ్యమేనా అనిపించింది. అయితే నేను కాళేశ్వరం ప్రాజెక్టు, బ్యారేజీలు, పంపుహౌజ్‌లు కళ్లారా చూశాను. ఎంతో అద్భుతం. మూడున్నరేళ్ల కిందట కేసీఆర్ ఏం చెప్పారో అది కళ్లముందు కనిపించింది' అని రాజీవ్ శర్మ వ్యాఖ్యానించారు. తెలంగాణలో విద్యుత్ రంగం సాధించిన విజయాల వెనుక జెన్‌కో-ట్రాన్స్‌కో సీఎండి దేవులపల్లి ప్రభాకర్‌రావు కృషి ఉందని ఈ సందర్భంగా రాజీవ్‌శర్మ,సీఎం కేసీఆర్ కొనియాడారు.

# మిషన్ భగీరథ వరం

## ఫ్లోరైడ్ ప్రాంతాలకు విముక్తి

నల్లగొండ,ఆగస్ట్19 (ఆంఎన్ఎ): మిషన్ భగీరథ పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే తప్ప ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ నివారణ జరిగేలా కనిపించడం లేదు. ఇంటింటికి నీరు వస్తేనే ఇది దూరం అవుతుందిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి కూడా అంగీకరించారు. ఇందుకు భగీరథ ఒక్కటే పరిష్కారం అన్నారు. భూగర్భ జలాల వినియోగం తగ్గితేనే ఇది సాధ్యం అన్నారు. శాశ్వత కరువు, ఫ్లోరోసిస్ నివారణకు కృష్ణా జలాలు అందించాలన్న పథకం ముందుకు సాగక పోవడంతో ఫ్లోరైడ్ గ్రామాలకు శాప విమోచనం కలగలేదు. జిల్లాలోని దేవరకొండ, మునుగోడు, ఈ ప్రాంత ప్రజలు ఫ్లోరైడ్‌తో పోరాడుతున్నారు. ఫలితంగా నక్కలగండి ఎత్తిపోతల ద్వారా కృష్ణా జలాలు అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించి, ముప్పై లక్షలు కేటాయించింది. కానీ ప్రభుత్వం ఈ పథకాన్ని నేటికీ పూర్తి చేయకపోవడంతో ప్రజలకు మంచినీటి లక్ష్యం నెరవేరడం లేదు. శ్రీశైలం ఎడమగట్టు సొరంగం పథకాన్ని చేపట్టి గ్రావిటీ ద్వారా 30 టీఎంసీల నీరు నల్గొండ జిల్లాలో అదనంగా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, 700 గ్రామాలకు తాగునీరు అందించాలని జిల్లా ప్రజలు ఆందోళన చేపట్టారు. దీంతో గతంలో నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా శ్రీశైలం కుడి, ఎడమ కాల్వలకు శంకుస్థాపన చేశారు. అయితే కుడి కాలువ పనులు పూర్తయ్యాయి. ఎడమ కాలువ పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీని పెండింగ్‌లో పెట్టి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడం జరిగింది. శ్రీశైలం సొరంగం పథకాన్ని చేపట్టాలన్న జిల్లా ప్రజల ఆందోళనతో అనుమతిచ్చారు. అందులో రెండు టన్నల్స్‌కు 1950 కోట్లతో ఇపిసితో టెండర్ పిలిచి జేపీ అసోసియేషన్స్ వారితో ఒప్పందం జరిగింది. దీన్ని నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉండగా, ప్రభుత్వం నిధులు కేటాయి ంచనందున పూర్తికాలేదు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే యాభై ఏళ్లు గడిచినా ఈ ప్రాజెక్టు పూర్తికాదు. కాబట్టి తక్షణమే పూర్తిచేసి అందులో అంతర్భాగమైన నక్కలగండి (లోయర్‌డిండి) రిజర్వాయర్ పనులను వెంటనే ప్రారంభించాలి. ఈ పథకంలో ఎన్ఎల్‌బీసీ సొరంగమార్గం ద్వారావచ్చే నాలుగువేల క్యూసెక్కులలో మూడువేల క్యూసెక్కులను దిగువ డిండి (నక్కలగండి) జలాశయం నుంచి రెండు స్టేజీలలో ఎగువ డిండికి 30 టీఎంసీల నీటిని ఎత్తిపోసి 3.4 లక్షల ఎకరాలకు సాగునీరం దించే సౌకర్యం ఉన్నది. శ్రీశైలం సొరంగ మార్గం ద్వారా వచ్చే నీటిని నక్కలగండి (చందంపేట మండలం) వద్ద 7. టీఎంసీల సామర్థ్యంతో లోయర్ డిండి రిజర్వాయర్‌ను ఏర్పాటు చేస్తారు. అక్కడి నుంచి ఎడమ కాలువ ద్వారా ఏఎమ్మార్పీకి సరఫరా చేస్తారు. గోనబోయినపల్లి సమీపంలోని మేళ్లచెరువును మిడ్ డిండి రిజర్వాయర్‌గా 11 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తారు. మిడ్ డిండి నుంచి 12.75 కిలోమీటర్ల సొరంగం ద్వారా పంప్‌హౌస్‌కు నీటిని విడుదల చేసి, అక్కడి నుంచి 560 మీటర్ల పొడవు, మూడుమీటర్ల వ్యాసార్థం కలిగిన ఆరు పైపుల ద్వారా 134 మీటర్ల ఎత్తు నుంచి అప్పర్ డిండికి సరఫరా చేస్తారు. ప్రస్తుత డిండి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 7.2 టీఎంసీలకు పెంచుతారు. మధ్య డిండి రిజర్వాయర్ నుంచి .7 కిలోమీటర్ల పొడవు కాల్వలు తవ్వుతారు. ఈ కాలువకు మధ్యలో కాసారం, దేవరకొండ, సామలపల్లి గ్రామాల వద్ద 7 టీఎంసీల సామర్థ్యంతో మూడు రిజర్వాయర్లు నిర్మిస్తారు. ఇవేగాక మైనంపల్లి, ఉప్పువాగు, నాంపల్లి, ఇర్విన్ వద్ద కూడా రిజర్వాయర్లు ఏర్పాటు- చేస్తారు. మిడ్ డిండి ద్వారా డిండి, దేవరకొండ, చందంపేట, గుర్రంపోడ్, ఉప్పువాగు, నాంపల్లి, మునుగోడు, చండూరు, కనగల్లు, నల్గొండ మండలాలలో సుమా రు 90,500 ఎకరాలు, అచ్చంపేట మండలంలో 1000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. నల్గొండ జిల్లాలో పశ్చిమ భాగంగా ఉన్న దేవరకొండ, మునుగోడు, నల్గొండ నియోజకవర్గాల్లో 14 కరువు పీడిత మండలాలలో మహబూబ్‌నగర్ జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల్లోని ఐదు మండలాల్లో సాగు, తాగునీరు అందించే ఈ పథకానికి ప్రణాళిక చేశారు.

# ఆలయాలకు శ్రావణశోభ

## గోదావరి తీరాల్లో భక్తుల సందడి

కరీంనగర్,ఆగస్ట్19(నేటినిజం ప్రతినిధి): శ్రావణ మాసం సోమవారం సందర్భంగా గోదావరి తీర శివాలయంలో భక్తులు పోటెత్తారు. అలాగే వేములవాడ మొదలుకుని ధర్మపురి, కాళేశ్వరం, బాసర తదితర క్షేత్రాలకు భారీగా భక్తులు తరలివచ్చారు. స్వామికి ప్రత్యేక పూజలు చేయించారు. కాళేశ్వరంలో గోదావరి స్నానాలు చేసిన భక్తులు స్వామి దర్శనం చేసుకున్నారు. ధర్మపురిలో కూడా గోదావరి స్నానాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గోదావరి కళకళలాడుతండడంతో ప్రజలు భారీగా తరలి వచ్చారు. బాసరలో కూడా అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వేముల వాడలో సోమవారం కాణంగా భారీగా భక్తులు తరలివచ్చారు. గుండంలో స్నానాలు ఆచరించి కోడె మొక్కులు తీర్చుకున్నారు. ఇకపోతే కోటిలింగాల గోదావరి తీరం భక్తులతో నిండిపోయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ వాహనాల్లో అధిక సంఖ్యలో తరలివచ్చారు. గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేశారు. ఈశాన్య మెట్లు దాటి ఆలయం ముంగిట వరకు నీరు నిలిచి ఉండటంతో నదిలో ఉసిరి వృక్షం వద్ద ఉన్న విగ్రహాలకు పూజలు చేశారు. అనంతరం ఆలయంలోని శ్రీ పార్వతీ కోటేశ్వర స్వామిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. పర్యాటక శాఖ జలవిహారంతో భక్తులు, పర్యాటకులు ఉత్సాహంగా గడిపారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని ఏడుపాయల దుర్గామాత ఆలయం భక్తులతో సందడి నెలకొన్నది. వివిధ ప్రాంతాల నుంచి చేరుకున్న భక్తులు మంజీరా నదిలోని పాయల్లో పుణ్యస్నానాలు చేసి దుర్గామాతను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చనలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఏడుపాయల్లో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా తగిన భద్రత చర్యలు చేపట్టారు. చిట్కుల్ గ్రామ శివారులోని చాముండేశ్వరీ ఆలయంలో భక్తుల సందడి నెలకొన్నది. ఆదివారం హైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, జహీరాబాద్, నారాయణఖేడ్, సంగారెడ్డి తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయం సమీపంలో ఉన్న మంజీరానదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చన, ఒడిబియ్యం సమర్పించారు. భక్తులు ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు క్రీడా ఎంపిక పోటీలు

కొత్తగూడెం,ఆగస్ట్19(ఆర్ఎన్ఎ): ఉమ్మడి జిల్లా పాఠశాల క్రీడల్లో భాగంగా ఈ నెల 20వ తేదీన పాల్వంచ కిన్నెరసాని స్పోర్ట్స్ ఆశ్రమ పాఠశాలలో బాలబాలికలకు విలువిద్య క్రీడా ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడల కార్యదర్శి టి లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికల్లో పాల్గొనే విద్యార్థులు అండర్ -14 విభాగంలో 1.1.2006 తరువాత జన్మించి ఉండాలని, అండర్-17 విభాగంలో 1.1.2003 తరువాత జన్మించిన వారు అర్హులుగా ఉంటారని తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే వారు ఆధార్ కార్డు, ఒరిజినల్ స్టడీ సర్టిఫికెట్‌తో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌నాయక్‌ను సంప్రదించి, ఈ నెల 20వ తేదీ ఉదయం పది గంటల్లోపు రిపోర్టు చేయాలని సూచించారు. అంతర్జాతీయ క్రీడాకారులు జీ మారప్ప, పీ ప్రసాద్‌లు హాజరై ఎంపికలు నిర్వహిస్తారన్నారు. క్రీడాకారులు తమ వెంట క్రీడాపరికరాలను తెచ్చుకోవాలని కోరారు.

# పాలన మరచి గుళ్ల చుట్టూ ప్రదక్షిణలా?

- కేసీఆర్ ప్రజాపాలనపై దృష్టిపెట్టాలి
- హామీలు అమలుచేయకుంటే దోషిగా మారక తప్పదు
- ఆరోగ్య శ్రీ సేవలను తక్షణమే పునరుద్ధరించాలి
- తెలంగాణలో అధికారంకోసం బీజేపీ పగటికలలు కంటుంది
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి

కరీంనగర్, ఆగస్టు19(ఆర్ఎన్ఎ) : ప్రజా సమస్యలు పరిష్కరించమని సీఎం కేసీఆర్‌కు వగ్గాలు అప్పగిస్తే.. ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా గుళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి విమర్శించారు. సోమవారం కరీంనగర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు..

ప్రతిపక్షాల అనైక్యతను అవకాశంగా తీసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తామని బీజేపీ పగటి కలలు కంటోందని, కానీ ఇక్కడ అధికారంలోకి రావడం అసాధ్యమని చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఆరేళ్లుగా తెలంగాణకు చేసిందేమీ లేదని చెప్పారు. ఆర్టీఐ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని చాడ పేర్కొన్నారు. టీఆర్ఎస్ పాలనలో ప్రజా పాలన రాష్ట్రంలో కనుమరుగైందని, సీఎం కేసీఆర్ స్వాములు, గుడుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కేసీఆర్ దోషిగా మారక తప్పదు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు నిరుద్యోగ భృతిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. ఓ వైపు ఫెడరల్ ఫ్రంట్ అంటూనే.. రాష్ట్రాల హక్కులను హరించే బిల్లులకు వత్తాసు పలుకుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయి నాలుగు రోజులు అవుతుందని, అయినా ఆరోగ్య శ్రీ ఆస్పత్రుల యాజమాన్యాలతో చర్చలు జరపకుండా కేసీఆర్ చోద్యం చేస్తున్నారని అన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోవటంతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వైద్యంకోసం ఆస్పత్రికి వెళ్తే ఆరోగ్యశ్రీ సదుపాయం లేక లబోదిబోమంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఇప్పటికైనా స్పందించి.. ఆరోగ్య శ్రీ బకాయిలు వెంటనే విడుదల చేసి.. ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించాలని వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పడంతో పాటు..వారికి ఆరు నెలలుగా వారికి జీతాలివ్వకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. సచివాలయం నిర్మాణం తో ఫైళ్లన్నీ చిందరవందర చేసారన్న చాడా.. ఏం కొంపలు మునిగాయని కొత్తది కడుతున్నారని ప్రశ్నించారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలపై సీఎం ఇప్పటికైనా దృష్టి సారించాలని, లేదంటే చరిత్రలో దోషిలా మిగిలిపోతారని వెంకటరెడ్డి హెచ్చరించారు.

# మూడెకరాల పంపిణీ మరిచారు

## ఆరోగ్యశ్రీ ఆగిపోయినా పట్టించుకోని సర్కార్: సిపిఐ

ఆదిలాబాద్,ఆగస్ట్19 (ఆర్ఎన్ఎ): బలహీన వర్గాల వారికి రెండు పడక గదుల ఇళ్లు, దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేయడంలో తెరాస ప్రభుత్వం జాప్యం చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ ఆరోపించారు. రేషన్ కార్డులు జారీచేయడం లేదన్నారు. ఇకపోతే ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. పేదలకు ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదన్నారు.

దేశంలో దోపిడీ వ్యవస్థ పెరిగిందని దాని నిర్మూలనకు సిపిఐ పార్టీ ఉద్యమాలు నిర్మిస్తుందని వెల్లడించారు. రైతులకు గిట్టుబాటు ధరలు, నాణ్యత ఉన్న విత్తనాలు, క్రిమిసంహారక మందులు అందక... ప్రజలు అల్లాడుతున్నారని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇదిలావుంటే రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టులు, భవనాల నిర్మాణాల పేరుతో కోట్ల రూపాయలు కొల్లగొడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలను మాయ మాటలతోనే మోసం చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ గుళ్లు, గోపురాలు నూతన భవనాల నిర్మాణాలను ఇచ్చిన ప్రాధాన్యత ఉద్యోగులకు, కార్మికులకు ఇవ్వడం లేదని ఆరో పించారు. గత 20 ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులుగా పని చేస్తున్న వారికి చాలీచాలని వేతనాలు చెల్లించడం పై ఎన్నో పోరాటాలు నిర్వహించామన్నారు. దశల వారీగా ఆందోళనలు చేపట్టి కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మధ్యాహ్న భోజన కార్మికులకు సరైన వేతనాలు చెల్లించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.18 వేలు చెల్లించి మేను చార్జీలు పెంచాలని, గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని సబ్సిడీ గ్యాస్ ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వడంతో అక్రమ తొలగింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు.

# మంత్రివర్గంలో అన్నివర్గాల నేతలకు స్థానం



- 13నుంచి 14మంది నేడు ప్రమాణస్వీకారం చేస్తారు
- తుదిజాబితా అమిత్‌షా నుంచి అందాల్సి ఉంది
- కర్ణాటక ముఖ్యమంత్రి యడియూరప్ప

బెంగళూరు, ఆగస్టు19(ఆర్ఎన్ఎ) : అనుకున్న విధంగానే మంగళవారం మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని, మంత్రివర్గంలో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత కల్పిస్తామని కర్ణాటక సీఎం యడియూరప్ప అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మంత్రివర్గ జాబితా మరికొన్ని గంటల్లో అమిత్ షా నుంచి అందుతుందని అన్నారు. మంత్రివర్గ విస్తరణ మంగళవారం 10.30 నుంచి 11.30 మధ్య ఉంటుందని యడియూరప్ప పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే గవర్నర్‌కి తెలియజేశానని, దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ప్రధాన కార్యదర్శిని ఆదేశించానని అన్నారు. 13 నుంచి 14 మంది మంత్రులు మంగళవారం ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలిపారు. మంత్రివర్గ కూర్పులో యడియూరప్పకు అనేక సవాళ్లు ఎదురవనున్నాయని, కుల, మత, ప్రాంతీయ సమీకరణాల్ని పరగణనలోకి తీసుకుంటూనే తనకు సహకరించిన అన్ని వర్గాలకు తగిన స్థానం కల్పించాలని, అలాగే చాలా మంది భాజపా ఎమ్మెల్యేలు ఉత్తర, మధ్య కర్ణాటకకు చెందినవారన్నారు. దీంతో ఆయా ప్రాంతాలకు తగిన ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందని యడియూరప్ప తెలిపారు. మరోవైపు తనకు, భాజపాకు అండగా ఉంటూ వస్తున్న లింగాయత్ సామాజిక వర్గం నాయకులు భారీ ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. కేబినెట్‌లో ఉపముఖ్యమంత్రులు ఎవరూ ఉండకపోవచ్చునని విశ్వసనీయ సమాచారం.




శంకర్‌మఠంలో ఆదివారం రాత్రి జరిగిన ప్రవాసాంధ్రుడు లలిత్‌ఆదిత్య అష్టావధానం కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారు కెవి రమణాచారి. చిత్రంలో దర్శనం పత్రిక ఎడిటర్ రాజేశ్వర శర్మ, దైవజ్ఞ శర్మ తదితరులు ఉన్నారు.

# ప్రమాదకర స్థాయిలో యమునా.. ఢిల్లీ ప్రభుత్వం అప్రమత్తం

న్యూఢిల్లీ,ఆగస్ట్19: ఉత్తర భారతదేశాన్ని వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్‌లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. హర్యానాలోని హత్నికుండ్ బ్యారేజ్‌కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో దిగువకు 8 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో.. యమునా నది ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తోంది. యమునా ప్రమాదకర హెచ్చరిక 204 మీటర్లు కాగా, డేంజర్ లెవల్ మార్క్ 204.50 మీటర్లు. ఇవాళ ఉదయం 204.70 మీటర్ల వద్ద వరద నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అత్యవసరంగా సమావేశం ఏర్పాటు చేశారు. గంట గంటకు వరద ఉద్ధృతి పెరిగే అవకాశం ఉన్నందున దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలు ప్రారంభించి, దిగువ ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు సీఎం కేజ్రీవాల్.

క్రీడలు

# క్రికెట్ చరిత్రలో తొలి కాంకషన్ సబ్‌స్టిట్యూట్



క్రికెట్ చరిత్రలో తొలి కాంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ మార్నస్ లబ్‌షేన్ రికార్డులకెక్కాడు. తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్ చేస్తుండగా ఇంగ్లండ్ పేసర్ ఆర్చర్ బౌన్సర్‌కు గాయపడ్డ ఆసీస్ ఆటగాడు స్టీవ్ స్మిత్ స్థానంలో అతడు ఈ మ్యాచ్‌లో ఆడాడు. స్మిత్ గాయపడ్డ నేపథ్యంలో ఐసీసీ కొత్త నిబంధనల మేరకు ఆసీస్ సబ్‌స్టిట్యూట్ కావాలని రిఫరీని సంప్రదించగా.. అందుకు అంగీకారం లభించింది. సవరించిన నిబంధనల ప్రకారం కాంకషన్ సబిస్టిట్యూట్ ఆటగాడు ఫీల్డింగ్ మాత్రమే కాకుండా.. బౌలింగ్, బ్యాటింగ్ చేసే అవకాశాన్ని కల్పించింది. ఆర్చర్ బౌన్సర్‌కు క్రీజులోనే కుప్పకూలిన స్మిత్ చివరి రోజు మైదానంలోకి అడుగుపెట్టలేదు. ఆదివారం ఉదయం అతడు తీవ్ర తలనొప్పితో బాధపడుతుండటంతో రెండో టెస్టు నుంచి తప్పించారు. అతడి స్థానంలో లబుషేన్‌ను ఎంపిక చేశారు. మరోవైపు ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో ఆర్చర్ వేసిన బంతి లబుషేన్ హెల్మెట్ గ్రిల్‌కు తాకడంతో ఊపిరిపీల్చుకున్నాడు. ఉత్కంఠ రేపిన యాషెస్ రెండో టెస్టు డ్రాగా ముగిసింది. ప్రస్తుతం ఆసీస్ 1-0 ఆధిక్యంలో కొనసాగుతోంది.

# టీమిండియాతో పాటు నవదీప్ సైనీ

న్యూఢిల్లీ: ఇండియా, వెస్టిండీస్ మధ్య జరగనున్న రెండు మ్యాచుల టెస్టు సిరీస్‌లో నవదీప్ సైనీ కూడా పాల్గొనబోతున్నాడు. కానీ, బౌలర్‌గా కాదు. నెట్స్‌లో బ్యాట్స్‌మెన్‌కు బౌలింగ్ చేయడానికి అతన్ని ఎంపిక చేశారు. ఇటీవల విండీస్‌తో జరిగిన టీ20 సిరీస్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి ప్రవేశించిన సైనీ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. ముఖ్యంగా మొదటి మ్యాచ్‌లో విండీస్ బ్యాట్స్‌మెన్‌కు తన బౌలింగ్‌తో ముప్పు తిప్పలు పెట్టి, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికైన విషయం తెలిసిందే.

బౌలర్‌గా సైనీ మంచి ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఎర్రబంతితో ఆడడానికి అతను అన్ని విధాల అర్హుడు. ముందుగా బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్, సీనియర్ బౌలర్‌ల పర్యవేక్షణలో అతను ఇంకా రాటుదేలే అవకాశముందని బీసీసీఐ అధికారి ఒకరు చెప్పారు.

# నేరుగా రెండో రౌండ్‌కు సింధు, సైనా..

బాసెల్ (స్విట్జర్లాండ్): బ్యాడ్మింటన్ ప్రపంచ చాంపియన్‌షిప్‌నకు సర్వం సిద్ధమైంది. ఎప్పటి నుంచో అం దని ద్రాక్షలా ఊరిస్తున్న ఈ టోర్నీ స్వర్ణ పతకాన్ని సాధించేందుకు భారత షట్లర్లు పట్టుదలగా ఉన్నారు. ఈ ఏడాది జరిగిన టోర్నీల్లో అంచనాల ను అందుకోలేకపోయిన మనవాళ్లు చాంపియన్‌షిప్‌ను చేజిక్కించుకొని టైటిల్ దాహం తీర్చుకోవాలని భావిస్తున్నా రు. మహిళల సింగిల్స్‌లో ఐదో సీడ్ పీవీ సింధు, స్టార్ ప్లేయర్ సైనా నెహ్వాల్.. చాంపియన్‌షిప్ కోసం ఎప్పటి నుంచో శ్రమిస్తున్నారు. మరోవైపు పరుషుల సింగిల్స్‌లో తెలు గు షట్లర్లు కిడాంబి శ్రీకాంత్, సాయి ప్రణీత్ సహా హెచ్ఎస్ ప్రణయ్, సమీర్ వర్మ సత్తా చాటాలని పట్టుదలగా ఉన్నారు. ఈ టోర్నీలో అదరగొట్టి గత వైభవాన్ని గుర్తుచేయాలని శ్రీకాంత్ ఆశిస్తున్నాడు.



ఈ ఏడాది మహిళల సింగిల్స్ విభాగంలో టైటిల్ సాధించిన ఏకైక భారత షట్లర్ సైనా నెహ్వాల్. జనవరిలో జరిగిన ఇండోనేషియా మాస్టర్స్‌లో సైనా విజేతగా నిలిచింది. ఇటీవల గాయాల కారణంగా ఇండోనేషియా, జపాన్ ఓపెన్ టోర్నీలకు ఆమె దూరమైంది. థాయ్‌లాండ్ ఓపెన్‌తో పునరాగమనం చేసినా.. క్వార్టర్స్‌లోనే వెనుదిరిగింది. చాంపియన్‌షిప్ కోసం ఎప్పటి నుంచో సిద్ధమవుతున్న సైనాకు తొలి రౌండ్‌లో బై లభించగా.. నేరుగా రెండో రౌండ్‌లో బరిలోకి దిగనుంది. అయితే, సైనాకు క్వార్టర్స్‌లో చెన్ యూ ఫీ (చైనా) రూపంలో బలమైన ప్రత్యర్థి ఎదురయ్యే అవకాశముంది. చెన్ ఈ ఏడాది నాలుగు టైటిళ్లు సాధించి జోరుమీదుంది.

## పురుషుల డబుల్స్‌లో మూడు జోడీలు

ఇటీవలే థాయ్‌లాండ్ ఓపెన్ టైటిల్ గెలిచి చరిత్ర సృష్టించిన భారత పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్‌సాయి రాజ్-చిరాగ్ శెట్టి గాయాల కారణంగా ప్రపంచ చాంపియన్‌షిప్‌నకు దూరమైంది. మను అత్రి-సుమిత్ రెడ్డి, ఎంఆర్ అర్జున్-శ్లోక్ రామచంద్రన్, అరుణ్ జార్జ్-శ్యామ్ శుక్లా జోడీలు బరిలో ఉన్నాయి. మహిళల డబుల్స్‌లో అశ్వినీ పొన్నప్ప- ఎన్.సిక్కిరెడ్డి, జక్కంపూడి మేఘన-పూర్విష, పూజ-సంజనా పోటీలో ఉన్నారు.

## పూర్వవైభవం కోసం

ఓ వైపు గాయాలు.. మరో వైపు వైఫల్యాలతో నిరాశలో ఉన్న స్టార్ షట్లర్, ఏడో సీడ్ శ్రీకాంత్.. చాంపియన్‌షిప్‌లో సత్తాచాటి గత వైభవాన్ని చాటిచెప్పాలని చూస్తున్నాడు. రెండేళ్ల క్రితం నాలుగు సూపర్ టైటిల్ సిరీస్‌లను గెలిచి ప్రపంచ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరిన అతడు.. 22 నెలలుగా ఒక్క టైటిల్ కూడా సాధించలేదు. తొలి రౌండ్‌లో నాట్ గుయెన్ (ఐర్లాండ్)తో శ్రీకాంత్ తలపడనున్నాడు. మరో తెలుగు షట్లర్ సాయి ప్రణీత్ ఈ ఏడాది మంచి ఫామ్‌లోనే ఉన్నాడు. స్విస్ ఓపెన్ ఫైన ల్ సహా జపాన్ ఓపెన్ సెమీస్ వరకు వెళ్లాడు. వరల్డ్ చాంపియన్‌షిప్‌నకు ముందు అర్జున అవార్డుకు ఎంపికైన ప్రణీత్.. తొలి రౌండ్‌లో జేసన్ ఆంటోనీ (కెనడా)ని ఢీకొట్టనున్నాడు. ప్రణయ్ తొలి రౌండ్‌లో ఈటు హీనో(ఫిన్లాండ్)తో తలపడనున్నాడు.

## ఈసారైనా స్వర్ణం

ఒలింపిక్ రజత పతక విజేత సింధుకు ప్రపంచ చాంపియన్‌షిప్‌లో మంచి రికార్డు ఉంది. గత రెండు టోర్నీల్లో ఫైనల్ వరకు వెళ్లిన సింధు... తుదిమెట్టుపై తడబడి రజత పతకాలు సాధించింది. 2017 ఫైనల్లో ఒకుహరా(జపాన్)తో 110 నిమిషాల పాటు సాగిన పోరులో అద్భుతంగా పోరాడినా సింధుకు నిరాశ తప్పలేదు. అ లాగే 2018 తుదిపోరులో కరోలినా మారి న్ (స్పెయిన్) చేతిలో ఓడిన సింధు స్వర్ణాన్ని చేజార్చుకుంది. 2013, 2014 టోర్నీల్లోనూ కాంస్య పతకాలు సాధించింది. ఈసారి ఎలాగైనా పసిడి పతకం పట్టాలని సింధు తీవ్రంగా శ్రమిస్తున్నది. ఫిట్‌నెస్, డిఫెన్స్‌పై ప్రత్యేక శ్రద్ధపెట్టింది.

అయితే, గతేడాది వరల్డ్‌టూర్ టైటిల్ తర్వాత ఈ సీజన్‌లో సింధు ఒక్కటైటిల్ కూడా సాధించలేకపోయింది. ఇండోనేషియా ఓపెన్ ఫైనలే ఆమెకు ఈ సీజన్‌తో అత్యుత్తమ ప్రదర్శన. ఈ నేపథ్యంలో ఇక్కడ స్వర్ణం సాధించి వచ్చే ఏడాది ఒలింపిక్స్ కోసం ఆత్మవిశ్వాసంతో సన్నద్ధమవ్వాలని భావిస్తున్నది. తొలి రౌండ్‌లో సింధుకు బై లభించగా.. రెండో రౌండ్‌లో పై యుపో(చైనీస్ తైపీ) లేదా లిండా జెట్చిరి(బల్గేరియా)తో తలపడనుంది. డ్రాలో భాగంగా సింధు, సైనా ఒకే పార్శ్వంలో ఉండటంతో.. అంచనాలకు తగ్గట్లు రాణిస్తే సెమీఫైనల్లో వీరిద్దరే తలపడే అవకాశాలు ఉన్నాయి.

# 'దేవాదుల' నీటి విడుదల ప్రణాళికపై మంత్రి ఎర్రబెల్లి సమీక్ష



హైదరాబాద్, ఆగష్టు 19: దేవాదుల ఎత్తిపోతల పథకం కింద రిజర్వాయర్‌ల నుంచి చెరువులకు, పొలాలకు నీటి సరఫరాను పకడ్బందీగా చేయాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికారులను ఆదేశించారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో జె. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం నీటి విడుదల ప్రణాళికపై సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. జనగామ జిల్లా పరిషత్ ఛైర్మన్ పాగాల సమోత రెడ్డి, ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, ఆరూరి రమేశ్, చల్లా ధర్మారెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, దేవాదుల సీఈ బంగారయ్య, ఎస్ఈ సుధాకర్‌రెడ్డితో పాటు వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ జిల్లాల సాగునీటి, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నాలుగోరోజు నిలిచిన ఆరోగ్యశ్రీ

## గాంధీ,ఉస్మానియాలకు పెరిగిన తాకిడి

హైదరాబాద్,ఆగస్ట్19 (ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వరుసగా నాలుగో రోజూ ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయి. దీంతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మంత్రి ఈటెల రాజేందర్ చర్చలు జరిపి వారికి భరోసా ఇచ్చినా పెద్దగా ఫలితం కానరావడం లేదు. దీనిపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇస్తే తప్ప ఆస్పత్రులు ముందుకు వచ్చే పరిస్థితి కానరావడం లేదు. నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో వైద్యసేవలు అందక నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్యశ్రీలో భాగంగా డయాలసిస్ నుంచి గుండెకు స్టంట్ వరకు వివిధ సమస్యలకు వేలాది మంది రోగులు ఖరీదైన సేవలను ఉచితంగా పొందుతున్నారు. అయితే ప్రభుత్వం బకాయిలు విడుదల చేయడంలేదంటూ గురువారం అర్ధరాత్రి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వైద్యసేవలు నిలిపివేశారు.గుండె, కిడ్నీ రోగులకు అత్యవసరంగా పేర్కొనే రక్తమార్పిడి పక్రియను సైతం అందించడం లేదంటూ బాధితులు వాపోతున్నారు. డిమాండ్‌లు పరిష్కరిస్తేనే సేవలు పునరుద్ధరిస్తామని

నెట్‌వర్క్ ఆస్పత్రులు స్పష్టం చేశాయి. సేవల నిలిపివేతతో సుదూర ప్రాంతాలు, మారుమూల జిల్లాల నుంచి నిమ్స్, గాంధీ ఆస్పత్రులకు వచ్చే రోగుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది.

# చర్చలకు గాయకుడు మికాసింగ్ కు ఆహ్వానం



హైదరాబాద్, ఆగష్టు 19:ప్రముఖ సింగర్ మికాసింగ్ పాక్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్ బంధువు పెండ్లిలో సంగీత కచేరి నిర్వహించడంపై భారతీయ సినీ కార్మిక సంఘాలు (ఏఐసీడబ్ల్యూఏ, ఎఫ్ డబ్ల్యూసీఈ)ఆయనపై నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మికాసింగ్ రెండు అసోసియేషన్లకు ఓ లేఖ రాశాడు. నిషేధం విధించే ముందు తన అభిప్రాయాన్ని తీసుకోవాలని మికా సింగ్ రెండు అసోసియేషన్లకు లేఖ రాశాడు.

దీనిపై ఎఫ్ డబ్ల్యూఐసీఈ అధ్యక్షుడు బీఎన్ తివారి మాట్లాడుతూ..అసోసియేషన్లు ఏ నిర్ణయం తీసుకున్నా అందుకు కట్టుబడి ఉంటానని మికాసింగ్ లేఖలో పేర్కొన్నారు. ఒకవేళ తాను ఏమైనా తప్పు చేసి ఉంటే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. అప్పటివరకు తనపై ఎలాంటి నిషేధం విధించవద్దని కోరారు. అసోసియేషన్ ప్రతినిధులు ఆగస్టు 20 న మికాసింగ్ ను కలుస్తారు. ఈ సమావేశం పూర్తయేవరకు మేం చట్టపరంగా ఎలాంటి చర్యలు తీసుకోమని తెలిపారు.

ఎఫ్ డబ్ల్యూఐసీఈ అధ్యక్షుడు బీఎన్ తివారి మాట్లాడిన ఓ వీడియోను మికా సింగ్ షేర్ చేశాడు. నా అభిప్రాయాన్ని, మనోభావాల్ని అర్థం చేసుకున్న బీఎన్ తివారీకి ధన్యవాదాలు. నా సమాజానికి, దేశానికి, ప్రజలకు మంచి చేసేందుకు కృషి చేస్తా. జై హింద్ అని ట్వీట్ చేశాడు మికాసింగ్.

# పాక్‌కు ఆఫ్ఘనిస్థాన్ ఝలక్

- కశ్మీర్ అంశంలోకి మమ్మల్ని లాగొద్దు
- తమదేశంపై పాక్ బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతోంది
- అమెరికాకు అఫ్ఘనిస్థాన్ అంబాసిడర్ రోయా రహ్మనీ

న్యూఢిల్లీ, ఆగస్టు19(ఆంఎన్ఎ) : పాకిస్థాన్‌కు అఫ్ఘనిస్థాన్ ఝలక్ ఇచ్చింది. కశ్మీర్‌లో నెలకొన్న పరిస్థితులను ఆఫ్ఘాన్‌కు జోడించి మాట్లాడటం ఆపేయాలని ఆ దేశానికి హితవు పలికింది. ఈమేరకు అమెరికాకు అఫ్ఘనిస్థాన్ అంబాసిడర్ రోయా రహ్మనీ మంగళవారం ఓ లేఖను ట్విటర్ ద్వారా విడుదల చేశారు. తమ దేశంపై పాక్ అర్థ రహితంగా, బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతోందని మండిపడ్డారు. అమెరికాకు పాకిస్థాన్ రాయబారి అసద్ మజీద్ ఖాన్ అఫ్ఘనిస్థాన్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, దీనిపై గట్టిగా ప్రశ్నిస్తున్నామని తెలిపారు. కశ్మీర్‌లో నెలకొన్న పరిస్థితులు అఫ్ఘనిస్థాన్‌లో తీవ్ర ప్రభావం చూపుతాయన్న వారి వ్యాఖ్యలు అర్థరహితమని, పాక్‌కు ఆఫ్ఘాన్ నుంచి ఎలాంటి ప్రమాదం లేదని, పశ్చిమ సరిహద్దుల్లో పాకిస్థాన్ వేలాంది మంది మిలటరీ బృందాలను ఎందుకు పెట్టిందో మాకు సరైన కారణం కనిపించడంలేదని పేర్కొన్నారు. పాకిస్థాన్‌లో ఉండే ఉగ్రవాదుల నుంచి ఆఫ్ఘాన్‌కు తరచూ ప్రమాదాలు ఎదురవుతూనే ఉన్నాయని తెలిపింది. మా దేశం వైపు ఉసిగొల్పేలా పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని, ఒక వేళ ఇందులో పాక్ పాత్ర లేకపోతే బహిరంగంగా దీనిపై మాట్లాడాలన్నారు. ఉగ్రవాదంపై కఠిన చట్టాలను అమలు పరచాలని లేఖలో పేర్కొన్నారు. కశ్మీరుకు స్వయంప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు అఫ్ఘనిస్థాన్ శాంతి భద్రతలపై ప్రభావం చూపుతుందని పాక్ ఇటీవల వ్యాఖ్యానించింది. అమెరికాకు పాకిస్థార్ రాయబారి మజీద్ ఖాన్ ఈ వ్యాఖ్యలు చేయడం పట్ల ఆఫ్ఘాన్ అప్పుడే తీవ్రంగా మండిపడింది. ఇప్పుడు మరోసారి స్పందించింది.

# టయోటా కార్లపై భారీ డిస్కౌంట్

ముంబై,ఆగస్టు19: ఆటోమోటివ్ రంగంలో భారీ కార్లకు పెట్టింది పేరు టయోటా. ఈ నెల చివరి వరకు దాదాపు అన్ని మోడల్స్‌పై సంస్థ 1.90లక్షల వరకు డిస్కౌంట్స్ ఇస్తోంది. ముఖ్యంగా ఇటియోస్, యారీస్, ఆల్టిస్, ఇన్నోవా క్రిస్టా మరియు ఫార్చునర్ మోడల్స్‌పై ఈ డిస్కౌంట్ ఆఫర్ కొనసాగనుంది.

కొన్ని నెలల నుంచి కార్ల కొనుగోళ్లు మందగించడంతో ఇలాంటి ఆఫర్లతో కస్టమర్లను ఆకర్షిస్తున్నాయి ఆయా కార్ల యాజమాన్య సంస్థలు. ఇందులో భాగంగా ఎక్సేంజి బోనస్, కార్పోరేట్ బోనస్, లాయాల్టీ బోనస్‌ల పేరుతో ఈ డిస్కౌంట్లు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా ఫార్చునర్ కార్లపై ఒక లక్ష వరకు ఎక్స్చేంజ్ బోనస్ లభించనుంది.

# ఇష్టారాజ్యంగా బీజేపీ నేతలు విమర్శలు చేయడం సరికాదు!

హైదరాబాద్, ఆగస్టు19: బేగంపేటలోని హోటల్ హరిత ప్లాజాలో 'రైతు మార్గదర్శి' పుస్తకాన్ని మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ ఛైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు, ఆగ్రోస్ ఎండీ సురేందర్, వ్యవ్యసాయశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'రైతులకు సంబంధించి ఆలోచనలను పుస్తకరూపంలో తీసుకొచ్చిన లింగంపల్లి కిషన్‌రావుకు అభినందనలు. రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తాను. ఉపాదిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని మన ఎంపీలు కోరారు. సీఎం కేసీఆర్ ఆలోచనతోనే రైతుబంధు, రైతుబీమా పథకాలు వచ్చాయి. రాష్ట్రపథకాలు అద్భుతమని నీతి ఆయోగ్ కితాబు ఇచ్చింది. రాష్ట్రానికి రూ.24వేల కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ కేంద్రానికి సూచించింది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లక్షల ఎకరాలకు సాగు నీరందే ప్రాజెక్టు ఎక్కడైనా నిర్మించిందా? కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలో పూర్తి చేసిన ఘనత కేసీఆర్ సర్కారుకే దక్కింది. ఇష్టారాజ్యంగా బీజేపీ నేతలు విమర్శలు చేయడం సరికాదని' నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు.



సినిమా

# 'తూనీగ' ట్రైలర్ విడుదల

వినీత్ చంద్ర, దేవయానీ శర్మ జంటగా నటించిన తూనీగ సినిమా ట్రైలర్‌ను చిత్ర యూనిట్ సామాజిక మాధ్యమాల ద్వారా విడుదల చేసింది. ఆద్యంతం ఆధునిక సాంకేతిక హంగులతో నిండిన ఈ ట్రైలర్ సినీ ప్రేమికులను విశేషంగా ఆకట్టుకుంటోంది. శ్రీకాకుళం జిల్లా కేంద్రానికి చెందిన ప్రేమ్ సుప్రీమ్ అనే యువకుడు దర్శకత్వం వహించిన ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకులను పలకరించనుంది. క్రౌండ్ ఫండింగ్ విధానంలో రూపుదిద్దుకున్న ఈ చిత్రానికి సంగీతం సిద్దార్థ్ సదాశివుని అందించగా, సినిమాటోగ్రఫీ హరీశ్ ఎదిగ సమకూర్చారు. ఎడిటర్‌గా ఆర్కే కుమార్, పోస్టర్ డిజైనర్‌గా వర్థమాన డిజిటల్ ఆర్టిస్ట్ ఎంకేఎస్ మనోజ్ వ్యవహరిం చారు.

ప్రేమ్ పెయింటింగ్స్ పతాకంపై తెరకెక్కిన ఈ సినిమాకు సంబంధించిన నిర్మాణాంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అంతా కొత్తవారే కలిసి రూపొందించిన ఈ చిత్రం ట్రైలర్‌ను మ్యాంగో మ్యూజిక్ సంస్థ ఆన్ లైన్ మాధ్యమాల ద్వారా విడుదల చేసింది. ఈ సందర్భంగా తమకెంతో సహకరిస్తున్న అన్ని ప్రసార మాధ్యమాలకూ, ప్రచురణ మాధ్యమాలకూ చిత్ర యూనిట్ కృతజ్ఞతలు తెలిపింది. ప్రచార సారథి రత్నకిశోర్ శంభుమహంతి నేతృత్వాన ఇప్పటికే విడుదలయిన డిజిటల్ డైలాగ్, డిజిటల్ పోస్టర్ వీక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని డైరెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. చిత్ర బృందానికి శ్రీకాకుళం ఫిల్మ్ క్లబ్ తరఫున రమేశ్ నారాయణ్ శుభాకాంక్షలు తెలిపారు.

# రూ.10 కోట్ల ఆఫర్ వదులుకున్న శిల్పా శెట్టి



ఫిట్ నెస్ కు సంబంధించిన ఓ ఆయుర్వేద కంపెనీ స్లిమ్మింగ్ పిల్స్(సన్నబడటానికి వాడే మాత్రలు)కు ప్రచారకర్తగా వ్యవహరించాలని కోరింది. అందుకు రూ.10 కోట్లు ఇస్తామని ఆఫర్ ఇచ్చింది సదరు కంపెనీ. కానీ అందుకు శిల్పా శెట్టి ఒప్పుకోలేదు. తాను నమ్మని విషయాలను ప్రజలకు చెప్పలేనని తేల్చి చెప్పేసింది.

తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ విషయం గురించి శిల్ప మాట్లాడుతూ.. 'టా÷-లబెట్లు, పౌడర్లు వాడటం, కడుపు కట్టుకోవడం వల్ల బరువు తగ్గుతారనే మాటలను నేను నమ్మను. పాటించను. అలాంటప్పుడు ఇలాంటి ఉత్పత్తులకు నేను ప్రచారకర్తగా ఎలా వ్యవహరిస్తాను. ఆహారంలో కొద్ది పాటి మార్పులు, క్రమం తప్పక వ్యాయామం చేస్తూంటే ఆలస్యమైనా సరే తప్పక బరువు తగ్గుతాం. ఇందుకు నేనే ఉదాహరణ. అంతే తప్ప ఇలాంటి ఉత్పత్తులను అంగీకరించను, ప్రోత్సాహించను' అని శిల్పా శెట్టి అన్నారు.

ప్రాధాన్యత ఇస్తారో అందరికీ తెలుసు. ఆమె సినిమాలు మానేసి 13 ఏళ్లు అయినా.. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటారు. తన ఇన్‌స్టాగ్రామ్ లో ఫిట్ నెస్, మంచి ఆహారం, వ్యాయామానికి సంబంధించిన వీడియోలు పోస్ట్ చేస్తూనే ఉంటారు. ఇప్పటికే పలు ప్రచార కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్నారు. ఇటీవల

# వైరల్ అవుతున్న రకుల్ బీచ్ ఫోటోలు!



అటు బాలీవుడ్‌తోపాటు ఇటు దక్షిణాదిలోనూ వరుస అవకాశాలు అందుకుంటూ చాలా బిజీగా ఉంది ఢిల్లీ భామ రకుల్ ప్రీత్ సింగ్. యంగ్ హీరోలతోపాటు సీనియర్ హీరోల సరసన కూడా ఆమె నటిస్తోంది. ఈ ఏడాది ఇప్పటికే ఆమె వివిధ భాషల్లో నటించిన మూడు చిత్రాలు విడుదలయ్యాయి. ప్రస్తుతం బాలీవుడ్‌లో సిద్దార్థ్ మల్హోత్రా సరసన, అలాగే తమిళంలో కమల్, శంకర్ 'భారతీయుడు-2'లోనూ నటిస్తోంది.

అంత బిజీగా ఉన్నప్పటికీ వీలు దొరికినప్పుడల్లా రకుల్ విదేశీ టూర్లకు వెళ్లి ఎంజాయ్ చేస్తుంటుంది. రకుల్ ప్రస్తుతం స్పెయిన్‌లోని ఇబిజలో సేదతీరుతోంది. అక్కడి బీచ్‌లో బికినీతో దిగిన ఫోటోలను రకుల్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసింది. 'పైన నీలాకాశం.. కింద ఇసుక.. మధ్యలో ప్రశాంతత' అంటూ రకుల్ పోస్ట్ చేసిన బికినీ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## పూరీ- విజయ్ మూవీలో జాన్వీ కపూర్ ?

ఇస్మార్ట్ శంకర్ వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ మరో క్రేజీ ప్రాజెక్ట్ తెరకెక్కించేందుకు సన్నాహాలు చేసుకుంటున్న సంగతి తెలిసిందే. యూత్‌ఫుల్ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో తన తాజా చిత్రం తెరకెక్కనుందని ఇటీవల పూరీ జగన్నాథ్ అఫీషియల్ అనౌన్స్‌మెంట్ చేశారు. పూరీ, ఛార్మి సంయుక్తంగా సినిమాను నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది షూటింగ్ ప్రారంభం కానుంది.

అయితే ఈ చిత్రంలో కథానాయికగా శ్రీదేవి తనయ జాన్వీ కపూర్‌ని ఎంపిక చేసే అవకాశాలు కనిపిస్తున్నాయని తెలుస్తుంది. జాన్వీ ఫేవరేట్ విజయ్ దేవరకొండ కాగా, ఆయనతో నటించే ఛాన్స్ వస్తే అమ్మడు మిస్ చేసుకోదని అంటున్నారు. మరి ఈ క్రమంలో పూరీ- విజయ్ దేవరకొండ సినిమాతో జాన్వీ కపూర్ తెలుగు తెరకి పరిచయం అవుతుందా అనే దానిపై చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతం జాన్వీ తక్త్, కార్గిల్ గర్ల్, రూహ్ అఫ÷-జా అనే చిత్రాలతో బిజీగా ఉంది.

# కృష్ణాలో తగ్గిన వరద ప్రవాహం

## శ్రీశైలం, సాగర్‌లకు తగ్గిన నీటి రాకడ

శ్రీశైలం,ఆగస్ట్19(ఆర్ఎన్ఎ): కర్ణాటక, మహారాష్ట్రలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో కృష్ణానదికి వరద ప్రవాహం క్రమంగా తగ్గుతోంది. దీంతో కిందకి కూడా నీటి విడుదలను తగ్గించారు. శ్రీశైలం జలాశయనికీ వరద క్రమంగా తగ్గుతోంది. జూరాల జలాశయం ఇన్‌ఫ్లో 3.54 లక్షల క్యూసెక్కులుకాగా.. 21 గేట్ల ద్వారా 3.39 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. జూరాల పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలుకాగా.. ప్రస్తుతం 8.434 టీఎంసీల నిల్వ ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 317.910 మీటర్లకుగానూ.. ప్రస్తుతం 213.516 మీటర్లుగా ఉంది. శ్రీశైలంలో ఇన్‌ఫ్లో 4.65 లక్షల క్యూసెక్కులు కాగా.. ఔట్‌ఫ్లో 3.79 లక్షలుగా నమోదైంది. జలాశయపూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులుకాగా.. ప్రస్తుత నీటిమట్టం 882.30 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ 215.81 టీఎంసీలకుగానూ.. ప్రస్తుతం 200.65 టీఎంసీల నీరు ఉంది. కుడిగట్టు విద్యుత్ కేంద్రం ద్వారా 30,931 క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం ద్వారా 42వేల క్యూసెక్కులు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా 2,400 క్యూసెక్కులు, హంద్రీనీవాకు 2,026 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ ద్వారా 34 వేల క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం 10 గేట్లను పైకెత్తి 2,68,717 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. మరోవైపు నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం భారీగా తగ్గింది. జలాశయానికి 3.19 లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా.. అంతేమొత్తాన్ని దిగువకు వదులుతున్నారు. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 586.50 అడుగులుగా ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటినిల్వ 312 టీఎంసీలకుగానూ.. ప్రస్తుతం 302.91 టీఎంసీల నీరు నిల్వ ఉంది. నాగార్జున సాగర్ 26 గేట్లను ఎత్తి 2.66 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇదిలావుంటే రాజోలి శివారులోని సుంకేశుల జలాశయంనుంచి వరదనీటి ప్రవాహం కొనసాగుతోంది. ఎగువనుంచి జలాశయానికి 55వేల క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుండగా 12గేట్లను ఒక మీటరు మేర ఎత్తి50వేల క్యూసెక్కుల నీటిని దిగువనున్న శ్రీశైలం జలాశయానికి విడుదల చేస్తున్నట్లుగా డ్యాం అధికారులు తెలిపారు. జలాశయం యొక్క గరిష్టస్థాయి నీటిమట్టం 292.00 మీటర్లు ఉండగా ప్రస్తుతం 290.00మీటర్ల నీటిమట్టం నమోదైనట్లుగా అధికారులు తెలిపారు.

## టూవీలర్ ఢీకొని వ్యక్తి మృతి

కొత్తగూడెం,ఆగస్ట్19 (ఆర్ ఎన్ఎ): పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తుమ్మలపల్లికి చెందిన వంగల వెంకటేశ్వర్లు(60) అక్కడిక్కక్కడే మృతి చెందాడు. తుమ్మలపల్లికి చెందిన వంగల వెంకటేశ్వర్లు సెంట్రింగ్ పనులుకు తిరువూరు వెళ్లి ఇంటికి తిరిగి వస్తూ ట్రాలీ ఆటో ఎక్కాడు. మార్గమధ్యలోని కుప్పెనకుంట్ల వద్ద మూత్ర విసర్జనకు ఆటో దిగాడు. ఆ సమయంలో కుప్పెనకుంట్ల నుంచి తిరువూరు వైపు మీనుగు జమలయ్య ద్విచక్ర వాహనంపై వెళుతూ వెంకటేశ్వర్లును ఢీకొటాడు. తీవ్ర గాయాలవడంతో వెంకటేశ్వర్లు అక్కడిక్కక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం పెనుబల్లి వైద్యశాలకు తరలించారు. జమలయ్యకూ గాయాలవడంతో వీఎం బంజర్ పోలీసులు పెనుబల్లి వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తోట నాగరాజు తెలిపారు.

# మూసీలో వ్యక్తి మృతదేహం స్వాధీనం



మూసీలో కొట్టుకు వచ్చిన గుర్తు తెలియని శవాన్ని బయటకు తీస్తున్న సిబ్బంది

హైదరాబాద్,ఆగస్ట్19(ఆర్ఎన్ఎ): అంబర్‌పేట పోలీసు స్టేషన్ పరిధిలోని అలీ కేఫ్ సమీపంలోని మూసీ నదిలో ఓ వ్యక్తి మృతదేహం కొట్టుకుపోతుండడాన్ని స్థానికులు గమనించారు. దీంతో పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. డీఆర్ఎఫ్ బృందాలను పోలీసులు అప్రమత్తం చేయగా.. ఆ బృందాలు అక్కడికి హుటాహుటిన చేరుకున్నాయి. మొత్తానికి కొట్టుకుపోతున్న వ్యక్తి మృతదేహాన్ని డీఆర్ఎఫ్ బృందాలు, పోలీసులు కలిసి మూసీలో నుంచి బయటకు తీశారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుడి శరీరం కాలిపోయి ఉంది. హత్యా? లేక ఆత్మహత్య? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది.

# పచ్చదనంతో ఖమ్మం కళకళలాడాలి

## మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఖమ్మం,ఆగస్ట్19(ఆర్ఎన్ఎ): ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో హరితహారం కార్యక్రమంలో భాగంగా 15లక్షల మొక్కలను నాటనున్నట్లు ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, మేయర్ డా.పాపాలాల్ తెలిపారు.నగరాన్ని పచ్చదనంగా నింపడానికి హరితహారం పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు చెప్పారు. సోమవారం నగర ఏసీపీ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటివరకు లక్షా 20వేల మొక్కలు నాటినట్లు వెల్లడించారు. నగరంలో కంపోస్టు యార్డులో 15 ఎకరాల స్థలంలో మొక్కలు నాటేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అనంతరం ఏడో డివిజన్ కొత్తగూడెంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో శాసనమండలి సభ్యుడు బాలస్వామి లక్ష్మినారాయణ, డీసీపీ మురళీధర్, ఏసీపీ వెంకటరావు, ఉపమేయర్ మురళీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రఫీ దినోత్సవంతో ర్యాలీ

గద్వాల,ఆగస్ట్19(ఆర్ఎన్ఎ): రాజోలి మండల కేంద్రమైన రాజోలిలో సోమవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఫొటోగ్రాఫర్ల మండల కార్యవర్గం ఆధ్వర్యంలో గ్రామంలోని బస్టాండ్ ప్రాంగణంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడినుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేకు కోసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు అంజి, సుధాకర్, అడవిస్వామి, వీరేశ్, రఘు, చిన్నవెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ఏర్పాట్లు: కలెక్టర్

ఖమ్మం,ఆగస్ట్19(ఆర్ఎన్ఎ): జిల్లాలోని 21 మండలాలలో నెలకొన్న భూసమస్యలను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతీ సోమవారం జిల్లా పరిషత్తులో నిర్వహించే ఫిర్యాదుల సమావేశంలోనే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ఇందుకోసం 21 మండలాల తహసీల్దార్లు, కంప్యూటర్ ఆపరేటర్లు ప్రతీ సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమానికి హాజరవ్వాలని ఆదేశించారు. దీంతో సమస్యల తక్షణ పరిష్కారానికి అవకాశం లభిస్తుందని ఆయన అన్నారు.

# ఐదు దశాబ్దాల క్రితం గల్లంతయిన విమానం

## తాజా గాలింపులో శకలాలు లభ్యం

న్యూఢిల్లీ,ఆగస్ట్19 (ఆర్ ఎన్ఎ): ఐదు దశాబ్దాల క్రితం గల్లంతైన ఓ భారత వాయుసేన విమాన శకలాలు తాజాగా లభ్యమయ్యాయి. హిమాచల ప్రదేశ్‌లోని లాహుల్ - స్పితి జిల్లాలో గల ఢాకా గ్లేషియర్‌లో ఏఎన్-12 బీఎల్-534 విమాన శకలాలను అధికారులు గుర్తించారు. బంగ్లా,భారత్ దళాలు సంయక్తంగా చేపట్టిన గాలింపు చర్యల్లో ఇవి లభించాయి. 1968 ఫిబ్రవరి 7న 98 మంది రక్షణ శాఖ సిబ్బందితో ప్రయాణిస్తున్న ఈ విమానం హిమాచల్‌ప్రదేశ్‌లోని రోహ్తంగ్ పాస్ మీదుగా వెళ్తుండగా గల్లంతైంది. చండీగఢ్ నుంచి ఈ విమానం లేహ్ ఎయిర్‌పోర్టుకు బయల్దేరింది. అయితే మరికొద్ది నిమిషాల్లో ల్యాండ్ అవుతుందనగా వాతావరణం అనుకూలించక పోవడంతో విమానాన్ని వెనక్కి మళ్లించాలని గ్రౌండ్ కంట్రోల్ సిబ్బంది పైలట్‌కు సమాచారమిచ్చారు. దీంతో పైలట్ విమానాన్ని తిరిగి చండీగఢ్‌కు మళ్లించారు. అయితే మార్గమధ్యంలో రోహ్తంగ్ పాస్ మీదుగా ప్రయాణిస్తుండగా ఈ విమానానికి కంట్రోల్ రూంతో సంబంధాలు తెగిపోయాయి. ఆ తర్వాత కొన్ని నెలల పాటు విమానం కోసం రక్షణశాఖ విస్తృత గాలింపు చేపట్టినప్పటికీ ఆచూకీ లభించలేదు. ఈ విమానంలో ప్రయాణించిన సిపాయ్ బేలీరామ్ మృతదేహాన్ని 2003లో హిమాలయన్ మౌంటనేరింగ్ ఇనిస్టిట్యూట్ సభ్యులు గుర్తించారు. దీంతో మళ్లీ



గాలింపు చేపట్టగా మరిన్ని మృతదేహాలను గుర్తించారు. 2009 నుంచి ఈ గాలింపు చర్యలను నిలిపివేశారు. అయితే గతేడాది జులైలో విమానానికి సంబంధించిన కొన్ని శకలాలు ఢాకా గ్లేషియర్‌లో పడినట్లు వార్తలు వచ్చాయి. దీంతో ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ సంయుక్తంగా మరోసారి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో ఆదివారం విమానానికి సంబంధించిన ప్రధాన భాగాలు లభ్యమయ్యాయి. ఏరో ఇంజిన్, ఎలక్ట్రిక్ సర్క్యూట్స్, ఇంధన ట్యాంక్ యూనిట్, ఎయిర్‌బ్రేక్ అసెంబ్లీ, కాక్‌పిట్ డోర్ తదితర భాగాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు.

# నకిలీ టికెట్లతో వెళ్లేందుకు యత్నం

## ఇద్దరు ప్రయాణికుల అరెస్ట్

హైదరాబాద్,ఆగస్ట్19(ఆర్ఎన్ఎ): నకిలీ టికెట్లతో ఢిల్లీ వెళ్లేందుకు ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులను సీఐఎస్ఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. దౌల్సాబ్, లక్ష్మి అనే ఇద్దరు.. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఇండిగో విమానంలో ఢిల్లీ వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే వీరి టికెట్లు నకిలీ అని తేలడంతో వారిని అదుపులోకి తీసుకున్న సీఐఎస్ఎఫ్ పోలీసులు.. ఎయిర్‌పోర్టు పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వీరిద్దరూ కర్ణాటకలోని రాయిచూర్ ప్రాంతానికి చెందినవారిగా పోలీసులు గుర్తించారు.

## అదుపుతప్పిన అంబులెన్స్: మహిళ మృతి

రంగారెడ్డి,ఆగస్ట్19 (ఆర్ ఎన్ఎ): శంకర్‌పల్లి మండలం హుస్సేన్‌పూర్ కూడలి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన అంబులెన్స్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 67 ఏళ్ల మహిళ మృతి చెందింది. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు.. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com